మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL / 25 / A4284

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 133 | 11 శనివారం, ఏప్రిల్ 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ట, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

## పేదల ప్రభుత్వంపై ప్రతిపక్షాల
# బురద రాజకీయం

వారికంటిన బురదను మాకు అంటించే ప్రయత్నం

సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం,ఏప్రిల్10నేషనలిస్ట్ వాయిస్**

ప్రతిపక్షానికి చెందిన కొంతమంది వారికి అంటిన బురదని అధికార పార్టీకీ, అధికార పార్టీ నాయకులకు అంటించాలని చూస్తున్నారని ఎవరు ఎన్ని కారుకూతలు కూసినా భవిష్యత్తు లో ఇందిరమ్మ ప్రభుత్వంని ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మలో 1.52 కోట్లతో నిర్మించిన ప్యాక్స్ గోదాములను ప్రారంభించారు.

మిగతా 2లో



# అన్నా.. నన్ను దేవుడే పంపిండు

-మీతో కలిసి పని చేయమని చెప్పిండు

-ఎర్రవల్లిలో కెసిఆర్‌తో జీవన్ రెడ్డి భేటీ

-ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని పలకించిన కెసిఆర్

**గజ్వేల్,ఏప్రిల్10నేషనలిస్ట్ వాయిస్**

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి కేసీఆర్‌ను పలకరిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. ' అన్నా.. నన్ను దేవుడే పంపిండు. మీతో కలిసి పని చేయమని' అంటూ కేసీఆర్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన జీవన్ రెడ్డి , కుమారులు, జగిత్యాల జడ్పీ మాజీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు కేసీఆర్‌ను కలిసినవారిలో ఉన్నారు.



## లెబనాన్‌లపై దాడుల్లో పౌరుల మృతిపై
# భారత్ ఆందోళన

- దేశ ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం
- గల్ఫ్ దేశాలతో చర్చలకు కేంద్రమంత్రులు
- విదేశాంగ శాఖ కార్యదర్శి రణ్‌ధీర్ జైస్వాల్ వెల్లడి

02



## పదేళ్లలో తెలంగాణను
# ఆగం చేశారు

- ఇప్పడేమో ఘనకార్యాలు చేసినట్లు బిల్డప్
- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ జూపల్లి

02



# పిచ్చి వాగుడు వాగితే ఖబర్దార్

- అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్లపై దుష్ప్రచారమా
- మండిపడ్డ మంత్రి సీతక్క

02



## ప్రారంభోత్సవానికి రెడీ అవుతున్న
# భోగాపురం

- జూలైలో ప్రారంభోత్సవానికి తేదీలు ఖరారు
- జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన డేట్లు ఫిక్స్ చేసిన ప్రభుత్వం
- ప్రారంభోత్సవానికి ప్రధాని మోడీకి ఆహ్వానం

02

## నేడు ఇస్లామాబాద్‌లో
# శాంతి చర్చలు

నగరంలో రెడ్ అలర్ట్ ప్రకటన

భారీగా బందోబస్తు ఏర్పాటు

**ఇస్లామాబాద్,ఏప్రిల్10నేషనలిస్ట్ వాయిస్**

అమెరికా–ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించినా.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మాత్రం తొలగిపోలేదు. సీజ్‌ఫైర్ వేళ.. శాంతి చర్చలకు పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. ఏప్రిల్ 11న శనివారం రాజధాని ఇస్లామాబాద్‌లో ఈ చర్చలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ హై అలర్ట్‌లోకి వెళ్లిపోయింది. ప్రభుత్వ భవనాలు, కీలక రహదారి మార్గాల వద్ద భద్రతా బలగాలు పహారా కాస్తున్నాయి. రాజధానిలోని రెడ్‌జోన్ చుట్టూ కట్టుదిట్టమైన భద్రత కొనసాగుతోంది. అక్కడ పరిమితసంఖ్య లోనే జనసంచారం కనిపిస్తోంది. ఇస్లామాబాద్‌లో దేశ పార్లమెంట్, కీలక ప్రభుత్వ కార్యాలయాలు, లగ్జరీ హోటళ్లు, ఎంబ సీలు, విదేశీ సంస్థల కార్యాల యాలున్న ప్రాంతాన్ని రెడ్‌జోన్‌గా పిలుస్తారు. ఈ చర్చల నేపథ్యంలో గురువారం, శుక్రవారం ఇస్లామాబాద్‌లో సెలవు ప్రకటించారు. దుకాణాలు మూత పడ్డాయి. తమ మధ్యవర్తిత్వంతోనే రెండు వారాల పాటు కాల్పుల విరమణ జరిగిందని చెప్పిన పాకిస్థాన్ (ఖజీతిబబిజీని).. ఇప్పుడు ఇరుదేశాల మధ్య శాంతిచర్చలకు ఆతిథ్యం ఇస్తోంది. ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ నేతృత్వంలోని బృందం అమెరికా తరఫున చర్చల్లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఇక ఇరాన్ వైపు నుంచి విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, పార్లమెంట్ స్పీకర్ ఘాలిబాఫ్ పాక్ బయల్దేరారంటూ అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

## హరివంశ్ నారాయణ సింగ్ కు
# మరో ఛాన్స్

రాష్ట్రపతి కోటాలో నామినేట్ చేసిన కేంద్రం

మరోమారు డిప్యూటీ చైర్మన్ అయ్యే అవకాశం



02

## రాజ్యసభ సభ్యుడిగా
# నితీశ్ ప్రమాణం



02



# రాష్ట్రపతి, ప్రధానులతో గవర్నర్ భేటీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్10నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా శుక్రవారం ఢిల్లీలో రాష్ట్రపతి, ప్రధానులను కలుసుకున్నారు. తెలంగాణ గవర్నర్‌గా నియమితులు అయ్యాక ఆయన తొలిసారి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్మును కలసారు. తనను గవర్నర్‌గా నియమించి పనచేసే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రధాని మోడీతో కూడా ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మోడీ గవర్నర్‌కు అభినందనలు తెలిపారు.




## కేబినేట్ ఎజెండా
# ముందే లీక్

- కీలక అంశాలు సైతం ముందే వెల్లడి
- గతంలో ఇలా జరిగితే ఎన్టీఆర్ కేబినేట్ రద్దు చేశారు
- సమాచారం లీక్ అయితే అందుకు మంత్రులదే బాధ్యత
- కేబినేట్ భేటీలో సిఎం చంద్రబాబు సీరియస్ వార్నింగ్
- జలధార తదితర పథకాలపై ప్రచారం కల్పించాలని ఆదేశం

**అమరావతి,ఏప్రిల్10నేషనలిస్ట్ వాయిస్**

సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశం

మిగతా 2లో



# లెబనాన్‌లపై దాడుల్లో పౌరుల మృతిపై భారత్ ఆందోళన

**న్యూఢిల్లీ,ఏప్రిల్10నేషనలిస్ట్ వాయిస్**

దేశ ఇంధన భద్రతను బలోపేతం చేసేందుకు కేంద్ర మంత్రులు గల్ఫ్ దేశాల్లో పర్యటిస్తున్నారని విదేశ్యాంగ శాఖ కార్యదర్శి రణ్‌ధీర్ జైస్వాల్ వెల్లడించారు. ఈ మేరకు ఖతార్‌తో ఒప్పందం చేసుకొనేందుకు చర్చలు కొనసాగుతున్నాయన్నారు. అదే సమయంలో పొరుగు దేశాల ఇంధన అవసరాలనూ తీర్చడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రెండు వారాల క్రితం భారత్.. శ్రీలంకకు 38 మెట్రిక్ టన్నుల పెట్రోలియం ఉత్పత్తులను సరఫరా చేసినట్లు వెల్లడించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు దేశ ఇంధన భద్రతను పటిష్టం చేసేందుకు మంత్రులు గల్ఫ్ దేశాల్లో పర్యటిస్తున్నారని చెప్పారు. విదేశాంగ మంత్రి ప్రస్తుతం మారిషస్‌లో ఉన్నారని, అక్కడి నుంచి 11,12 తేదీల్లో యూఏఈలో పర్యటిస్తారని తెలిపారు. భారత్-యూఏఈ సంబంధాల బలోపేతంపై అక్కడి నాయకులతో చర్చిస్తారని అన్నారు. పెట్రోలియం మంత్రి సైతం ప్రస్తుతం ఖతార్‌లో పర్యటిస్తున్నట్టు చెప్పారు. భారత్‌కు నమ్మకమైన ఇంధన సరఫరాదారుగా ఉన్న ఖతార్ సైతం భారత్‌తో ఇందన సహకారానికి కట్టుబడి ఉన్నట్టు తెలిపిందని వివరించారు. ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయ సముద్ర జలాల్లో చిక్కుకుపోయిన భారత నావికులను సురక్షితంగా స్వదేశానికి తీసుకుని రావడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేశంలో ఎల్‌పీజీ, పెట్రోల్ ఇతర ఇంధన నిల్వలకు ఎటువంటి కొరతా లేదని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ పేర్కొన్నారు. పెట్రోల్ బంకులలో తగినంత నిల్వలు ఉన్నాయని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ల సరఫరా సాధారణంగానే ఉందన్నారు. ఇకపోతే లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరుపుతున్న వైమానిక దాడులపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో పౌరులు మరణించినట్టు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నట్టు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఉద్రిక్తతలు తగ్గించి సంయమనం పాటించాలని కోరింది. అంతర్జాతీయ చట్టాల గౌరవం, పౌరుల రక్షణ అత్యంత ముఖ్యమని స్పష్టం చేసింది. అమెరికా, ఇరాన్ మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినప్పటికీ లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. లెబనాన్ ఈ ఒప్పందం పరిధిలోకి రాదని ఇజ్రాయెల్ వాదిస్తోంది. లెబనాన్‌పై దాడులు ఆపకుంటే అమెరికాతో శాంతి చర్చల నుంచి వైదొలుగుతామని ఇరాన్ హెచ్చరిస్తోంది.'లెబనాన్‌పై దాడుల్లో పెద్దసంఖ్యలో పౌరులు మరణించినట్టు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. యూఎన్ఐఎఫ్ఐఎల్‌కు ట్రూప్ కంట్రిబ్యూటింగ్ దేశంగా లెబన్‌నాన్‌లో శాంతి, భద్రతలకు భారత్ ఎంతో వెచ్చిస్తోంది.

మొదటిపేజీ తరువాయి

# పేదల ప్రభుత్వంపై ప్రతిపక్షాల బురద రాజకీయం

అలాగే మండలంలో 191 మంది లబ్దిదారులకు మంజూరైన రూ. 58.58 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలిన ఈ ప్రభుత్వం పేదవారికి అండగా ఉంటుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ధాన్యం కొన్న వారం రోజుల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు. కేవలం నాలుగు నెలల్లోనే రూ. 20,670 కోట్ల మేర రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించామని ఏడాదికి ఎకరానికి రూ. 12 వేలు అందిస్తూ, సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త గా 3.80 లక్షల మందికి పాస్ పుస్తకాలను అందజేశామన్నారు. ధరణి తో రైతులు ఇబ్బందులు పడ్డారని దాన్ని బంగాళాఖాతంలో వేసి భూ భారతి తీసుకొచ్చామని తెలిపారు. అనంతరం వెంకటాపురంలో దేపంగి శ్రీకాంత్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి.. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, మునిసిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి పుల్లయ్య, తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# కేబినేట్ ఎజెండా ముందే లీక్

**అమరావతి,ఏప్రిల్10నేషనలిస్ట్ వాయిస్**

సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశం దాదాపు 3 గంటలకు పైగా సాగింది. ఈ సమావేశంలో.. అమరావతికి ఆమోదంపై కేంద్రానికి, ప్రధాని మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడంతో పాటు.. కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది కేబినెట్.. అయితే, ఎజెండా అంశాలపై చర్చ ముగిసిన తర్వాత.. మంత్రులతో ప్రత్యేకంగా సమావేశమైన సీఎం చంద్రబాబు.. కీలక సమాచారం లీక్ అవుతున్న అంశంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేబినెట్ అజెండాతో పాటు ప్రభుత్వానికి సంబంధించిన ముఖ్యమైన వివరాలు ముందుగానే బయటకు ఎలా వస్తున్నాయంటూ మంత్రులను ప్రశ్నించారు. ఇకపై క్యాబినెట్ సమావేశానికి ముందే ఎజెండా లీకైతే సంబంధిత మంత్రులే బాధ్యత వహించాల్సి వస్తుందని స్పష్టంగా హెచ్చరించారు. గతంలో ఇలాంటి లీకుల కారణంగా ఎన్టీఆర్ తన కేబినెట్‌ను రద్దు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, అలాంటి పరిస్థితి మళ్లీ రాకూడదని చెప్పారు. ఎన్టీఆర్ ఎవరు లేకుండా 15 రోజులు ప్రభుత్వాన్ని నడిపారని సీఎం గుర్తు చేశారు. పేపర్ లీక్ కేసులో ఆ రోజు బాలయోగి రాజీనామా చేశారని చెప్పారు. ఇప్పుడు సాంకేతికతతో ఎవరి నుంచి లీక్ అయిందో తేలికగా కనుక్కోవచ్చని స్పష్టం చేశారు. మంత్రులు, కార్యదర్శులు బాధ్యతగా ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అదేవిధంగా, ప్రభుత్వ పథకాల అమలుపై కూడా సీఎం మంత్రులకు పలు సూచనలు చేశారు. 'జలధార' పథకం గురించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని సూచించారు. పాస్‌బుక్స్ వ్యవహారంపై రెవెన్యూ అధికారులు, సంబంధిత మంత్రులు నెలకు కనీసం నాలుగు సార్లు ప్రాంతాల వారీగా పర్యటించాలని ఆదేశించారు. 'సూర్య ఘర్' పథకంపై మరింత దృష్టి పెట్టాలని, వచ్చే ఏడాదితో ముగియనున్న లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని మంత్రులకు నిర్దేశిరచారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే మహిళా బిల్లుపై కూడా కేబినెట్‌లో చర్చ జరిగింది. ఇక, రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. మూడు నుంచి నాలుగు నెలల వ్యవధిలో ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. మొత్తంగా, ఏపీ కేబినెట్‌లో లీకుల అంశంపై సీఎం చంద్రబాబు గట్టి హెచ్చరిక జారీ చేయడంతో పాటు, ప్రభుత్వ పథకాల అమలుపై స్పష్టమైన దిశానిర్దేశర చేశారు. అజెండా అంశాలు ముగిశాక వివిధ అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు.

# పదేళ్లలో తెలంగాణను ఆగం చేశారు

**హైదరాబాద్,ఏప్రిల్10నేషనలిస్ట్ వాయిస్**

గత ప్రభుత్వ నాయకులకు సరైన ఆలోచన, అవగాహన లేక రాష్ట్రానికి తీవ్ర నష్టం చేశారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. నీళ్లు లేని చోట మాత్రం పదేళ్లలో అనేక ప్రాజెక్టులు కట్టారని విమర్శించారు. కాళేశ్వరం ఇందుకు నిదర్శనమని అన్నారు. పలమూరులో పదేళ్లుగా ఒక్క పని చేయలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ధనిక రాష్ట్రం అప్పగిస్తే, రూ.8 లక్షల కోట్లు ఎందుకు అప్పు చేశారని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు కాలువలకు ఇంకా అనుమతే రాలేదన్న జూపల్లి.. పాలమూరు ప్రాజెక్టుపై రాజకీయాలు చేస్తోంది మీరా? మేమా? అని నిలదీశారు. పాలమూరు ప్రాజెక్టును 80శాతం పూర్తి చేశామని అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. అబద్ధాలతోనే పాలన చేశారని, ప్రజలను మోసం చేశారని అన్నారు. హరీష్ వ్యాఖ్యలపై మంత్రి మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తయ్యాయని హరీశ్‌రావు చెబుతున్న మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. రూ.80 వేల కోట్ల అంచనా వ్యయం ఉన్న ప్రాజెక్టులో కేవలం రూ.25 వేల కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు ఎలా పూర్తి చేశారని నిలదీశారు. కనీసం కాలువల నిర్మాణం పూర్తి చేయలేదని, భూసేకరణ చేపట్టలేదని, పరిపాలనా అనుమతులు కూడా లేవని విమర్శించారు. ఎన్నికల ముందు హడావుడిగా పంపులు ఆన్ చేసి ప్రజలను వంచించారు తప్ప, ఒక్క ఎకరాకైనా నీళ్లు ఇచ్చారా? అని ప్రశ్నించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరుపై రూ. 7 వేల కోట్లు ఖర్చు చేస్తే, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రూ. 8,300 కోట్లు వెచ్చించాయని గుర్తు చేశారు. గొల్లపల్లి రిజర్వాయర్ భూసేకరణలో భాగంగా 2.5 శాతం మంది రైతులకు మాత్రమే నష్టం వాటిల్లుతోందనని... కానీ 97.5 శాతం మంది రైతులకు ప్రయోజనం చేకూరుతోందని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# మహిళా తో అసభ్యకరంగా ప్రవర్తించిన ఫీల్డ్ అసిస్టెంట్ కేసు నమోదు



**ప్రజా సాక్షి అడ్డగూడూర్ మండలం ఏప్రిల్ 10**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల పరిధిలోని గట్టసింగారం గ్రామానికి చెందిన ఉపాధి హామీ తాత్కాలిక ఫీల్డ్ అసిస్టెంట్ ఈదుల రమేష్ తండ్రి బిక్షం అను అతను ఉపాధి హామీ పనిచేయడానికి వచ్చే మహిళను అసభ్యకరంగా వేధిస్తూ లైంగిక కోరిక తీర్చమని వెంటపడుతూ లేనిచో పనిలో ఆటంకం కల్పిస్తానని, గతంలో ఆమెతో మాట్లాడిన వాట్సఅప్ వీడియో కాలింగ్ ని బయట పెడతానని బెదిరిస్తూ నిన్నటి రోజున ఆ మహిళతో గతం లో వీడియో కాల్ మాట్లాడిన స్క్రీన్ షాట్ ను ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేసి, వాట్సప్ డీపీ గా పెట్టినాడు అట్టి విషయంపై ఆ మహిళ ఫిర్యాదు మేరకు అడ్డగూడూర్ వెంకట్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మొదటిపేజీ తరువాయి

# పిచ్చి వాగుడు వాగితే ఖబర్దార్

**భద్రాద్రి కొత్తగూడెం,ఏప్రిల్10నేషనలిస్ట్ వాయిస్**

అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క అన్నారు. అంగన్వాడీ అంటే అమ్మఒడి అంటూ సీతక్క అభివర్ణించారు. మినీ అంగన్వాడీలను కాంగ్రెస్ ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసిందని.. ఆ టీచర్లకు ఇప్పుడు రూ.2 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్లు కూడా ఇస్తున్నామని పేర్కొన్నారు. అంగన్వాడీలకు గతంలో సెలవులు కూడా ఉండేవి కాదని.. కాంగ్రెస్ సర్కార్‌లో వారికి సెలవులు ఇస్తున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీకి దక్కుతుందని ప్రశంసించారు. మహిళా శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో అంగన్వాడీ టీచర్లకు మంత్రి సీతక్క స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. స్మార్ట్ ఫోన్లు పంపిణీ సందర్భంగా తనపై వస్తున్న ఆరోపణలను సీతక్క ఖండించారు. తనపై కొంతమంది పిచ్చి వాగుడు వాగుతున్నారని ఆగ్రహించారు. అసత్య ప్రచారాలతో అబద్దాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సెల్ ఫోన్ల కొనుగోలుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆన్ లైన్ టెండర్లు వేసిందని.. ఎక్కడా అవినీతి జరగలేదన్నారు. కేంద్రం ఇచ్చిన గైడ్ లైన్ల ద్వారా మాత్రమే రూ.11,600 తక్కువ రేటుతో సెల్ ఫోన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు.తమ ప్రభుత్వం ఫోన్లు కొన్నది రూ.11 వేలకే అయితే రూ.14 వేలకు కొన్నట్లుగా ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు సీతక్క. పేదలకు మంచి చేసే తమ లాంటి వాళ్ల మీద చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న వారికి లీగల్ నోటీసులు ఇస్తామని మంత్రి హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా గత ప్రభుత్వ పాలకులకు నిద్రపట్టడం లేదని విమర్శించారు. నిజాలు ఉంటే నిరూపించాలని, అంతేగాని బట్ట కాల్చి మీద వేస్తామంటే ఉరుకునే పరిస్థితి లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# ప్రారంభోత్సవానికి రెడీ అవుతున్న భోగాపురం

**విశాఖపట్నం,ఏప్రిల్10నేషనలిస్ట్ వాయిస్**

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, ఏపీ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. జూలై మొదటి వారంలో ఈ విమానాశ్రయం ప్రారంభం కానుండటంతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోనున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు తుది దశకు చేరుకున్నాయి. జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఈ విమానాశ్రయ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఇప్పటికే ఆహ్వానం పంపారు. మోదీ షెడ్యూల్ ఆధారంగా జూలై 5వ తేదీ లేదా 8వ తేదీల్లో ఒకటి ఖరారు కానుంది. జూన్ 30వ తేదీ కల్లా మిగిలిన అన్ని పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం అదనపు సిబ్బందిని మోహరించి రాత్రింబవళ్లు పనులు కొనసాగిస్తున్నారు. అంతర్జాతీయ విమానాల రాకపోకల కోసం అవసరమైన ఇమ్మిగ్రేషన్ స్టేటస్ నోటిఫికేషన్‌ను త్వరగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఈ విమానాశ్రయాన్ని కస్టమ్స్ ఎయిర్‌పోర్ట్‌గా కేంద్రం నోటిఫై చేసింది.విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు లేకుండా ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. విశాఖపట్నం నుంచి భోగాపురం వెళ్లే మార్గంలో అత్యంత రద్దీగా ఉండే ఆనందపురం జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి ఫ్లైల ఓవర్ అలైన్‌మెంట్‌ను ఖరారు చేశారు. దీనికి సంబంధించిన డీపీఆర్ 45 రోజుల్లో సిద్ధం కానుంది.భోగాపురం వరకు మెట్రో సౌకర్యాన్ని కల్పించేందుకు సంస్థ సవరించిన డీపీఆర్‌ను సిద్ధం చేస్తోంది. ఇది డబుల్ డెక్కర్ మోడల్‌లో ఉండబోతోంది (కింద రోడ్డు, పైన మెట్రో). విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి భోగాపురం వరకు ఈ కారిడార్ విస్తరించనుంది.

మొదటిపేజీ తరువాయి

# అన్నా.. నన్ను దేవుడే పంపిండు

ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాలపై చర్చించారు. తాజా రాజకీయాలు, కాంగ్రెస్ తీరును ఆయన కెసిఆర్‌తో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి తొలిసారి వచ్చిన జీవన్ రెడ్డిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డా. కె.సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.' తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరమున్నదని, మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీదగ్గరికి పంపించిండు. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాళ్ల కైనా మీతో కలిసిపనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది' అంటూ మనసులోని మాటను వ్యక్తం చేశారు. ఈ సంధ్భంగా జీవన్‌రెడ్డిని కేసీఆర్ సన్మానించారు. జీవన్ రెడ్డి కూడా కెసిఆర్‌కు శాలువా కప్పి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉండి, తెలంగాణ తనానికి దర్పణంగా నిలిచే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం, కేసీఆర్‌ను 'అన్నా' అని సంబోధిస్తూ భావోద్వేగానికి లోనవ్వడం చూస్తుంటే.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించబోతున్నాయని స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ఈ చేరిక ఒక పెద్ద ఊతమివ్వనుంది.

మొదటిపేజీ తరువాయి

# రాజ్యసభ సభ్యుడిగా నితీశ్ ప్రమాణం

**న్యూఢిల్లీ,ఏప్రిల్10నేషనలిస్ట్ వాయిస్**

బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ శుక్రవారం రాజ్యసభ సభ్యునిగా ప్రమాణస్వీకారం చేశారు. రాజ్యసభ ఛైర్మన్ సి.పి రాధాకృష్ణన్ తన ఛాంబర్‌లో నితీష్‌కుమార్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. నితీష్‌కుమార్ హిందీలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి, రాజ్యసభ నేత జెపి నడ్డా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌లు హాజరయ్యారు. అలాగే జెడియు నేత, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజరు కుమార్ ఝా, కాంగ్రెస్ నేత జైరాం రమేష్, బిజెపి ఎంపి మాజీ కేంద్రమంత్రి అయిన రాజీవ్ ప్రతాప్ రూడీ తదితరులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్‌డిఏ తదుపరి బీహార్ సిఎం ఎవరనేది త్వరలోనే వెల్లడించనుంది. బహుశా ఏప్రిల్ 14న కొత్త ముఖ్యమంత్రిని ఎన్‌డిఏ ఎన్నుకునే అవకాశం ఉంది.

# హరివంశ్ నారాయణ సింగ్ కు మరో ఛాన్స్

**న్యూఢిల్లీ,ఏప్రిల్10నేషనలిస్ట్ వాయిస్**

రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ సింగ్ కొనసాగే అవకాశముంది. అనుభవజ్ఞుడైన నాయకుడిగా, నిష్పక్షపాతంగా సభను నడిపించే సమర్థత కలిగిన వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉంది. భారత పార్లమెంట్ ఎగువసభలో అత్యంత హుందాతనం గల నేతగా పేరుగాంచిన హరివంశ్.. మరోసారి రాజ్యసభ సభ్యుడిగా కొనసాగబోతున్నారు. మాజీ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ పదవీ విరమణతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనను నామినేట్ చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 80 ప్రకారం.. సాహిత్యం, శాస్త్రం, కళలు, సామాజిక సేవ వంటి రంగాల్లో విశేష కృషి చేసిన 12 మందిని రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేస్తారు. హరివంశ్ తనకున్న సుదీర్ఘ జర్నలిజం అనుభవం, సామాజిక స్పృహతో ఈ కోటాలో ఎంపికయ్యారు. బిహార్ నుంచి జేడీయూ తరఫున ఎన్నికైన ఆయన సభ్యత్వ కాలం ఏప్రిల్ 9వ తేదీన ముగిసింది. సాధారణంగా పార్టీ కోటాలో సభ్యత్వం ముగిసిన తర్వాత తిరిగి పార్టీ టికెట్‌పైనే వస్తుంటారు. కానీ, కేంద్ర ప్రభుత్వం ఆయన సేవలను ప్రత్యేకంగా గుర్తించి రాష్ట్రపతి కోటా ద్వారా నేరుగా సభకు పంపడం గమనార్హం. రాజ్యసభ 13వ డిప్యూటీ చైర్మన్‌గా ఆయన పనిచేసిన తీరు అమోఘం. క్లిష్టమైన బిల్లుల చర్చ సమయంలో సభలో గందరగోళం నెలకొన్నప్పుడు, ఆయన చూపిన ప్రతిభ, నిష్పక్షపాత నిర్ణయాలు అధికార, ప్రతిపక్షాల మన్ననలు పొందాయి. హరివంశ్ నారాయణ్ సింగ్‌ను మళ్లీ సభకు పంపడం వెనుక కేంద్ర ప్రభుత్వం కొన్ని కీలక వ్యూహాలను రచించిన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎగువ సభలో ప్రతిపక్షాల బలం గణనీయంగా ఉన్నప్పుడు, సభను సమర్థవంతంగా నడపగలిగే వ్యక్తుల అవసరం ప్రభుత్వానికి ఉంటుంది. హరివంశ్ ఆ విషయంలో ఇప్పటికే తన సత్తా చాటారు. తాజా నామినేషన్‌తో ఆయన మళ్లీ రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికయ్యే అవకాశముంది. నామినేటెడ్ సభ్యుడిగా ఉంటూ ఈ బాధ్యతలు చేపడితే, అది సభకు మరింత గౌరవాన్ని తెస్తుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. సీనియర్ జర్నలిస్టుగా హరివంశ్‌కున్న విలువలు, రాజకీయాలకు అతీతంగా ఆయనకు ఉన్న ఆదరణ ప్రభుత్వానికి సానుకూల అంశమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రాజకీయాల్లో హుందాతనం తగ్గుతున్న కాలంలో, హరివంశ్ నారాయణ్ సింగ్ వంటి సీనియర్ల సేవలను వినియోగించుకోవడం ప్రజాస్వామ్యానికి శుభపరిణామమని తెలిపారు. రంజన్ గొగొయ్ స్థానంలో ఓ అనుభవజ్ఞుడైన పార్లమెంటేరియన్ రావడం సభ గౌరవాన్ని మరింత పెంచుతుందనడంలో సందేహం లేదని పేర్కొన్నారు. హరివంశ్ నారాయణ్ సింగ్ మళ్లీ డిప్యూటీ చైర్మన్ బాధ్యతలు చేపడితే.. సభలో చర్చల నాణ్యత మరింత మెరుగుపడుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

-డిజిటల్ సాంకేతికతతో మెరుగుపడ్డ అంగన్‌వాడీ సేవలు-పారదర్శక టెండర్ ద్వారా స్మార్ట్‌ఫోన్‌ల కొనుగోలు
-త్వరలోనే 15 వేల అంగన్వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్-సిబ్బంది సంక్షేమం వేతనాల పెంపుపై సానుకూల నిర్ణయం త్వరలో
-అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)





**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 10(నేషనలిస్ట్ వాయిస్):**

అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని డిజిటల్ సాంకేతికతతో అంగన్‌వాడీ సేవలు మెరుగుపడ్డాయని త్వరలోనే 15 వేల అంగన్వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ను విడుదల చేయనున్నట్లు మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో శుక్రవారం పోషణ్ పక్వాడ కార్యక్రమం ప్రారంభోత్సవం అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోషకాహార కార్యక్రమాలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అభినందించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ ద్వారా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పిల్లల బరువు పోషకాహార వివరాలు గర్భిణీలు బాలింతల ఆరోగ్య సమాచారాన్ని డిజిటల్ విధానంలో నమోదు చేయడం ద్వారా పారదర్శకత వేగం పెరుగుతాయని వివరించారు. స్మార్ట్‌ఫోన్‌ల కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడిందని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఓపెన్ టెండర్ విధానంలో కొనుగోలు చేపట్టగా ప్రారంభంలో సుమారు రూ.14,000 వరకు ధరలు వచ్చినప్పటికీ పలు దఫాల టెండర్ ప్రక్రియ అనంతరం ఒక్కో ఫోన్‌ను రూ.11,650కు పొందగలిగామని తెలిపారు. ప్రజల డబ్బు ఆదా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని మంత్రి సూచించారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల క్రితం 9,000కు ఫోన్లు కొనుగోలు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ ప్రస్తుతం చేపట్టిన పారదర్శక విధానంపై దుష్ప్రచారం జరుగుతోందన్నారు. ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, భద్రాద్రి కొత్తగూడెం వంటి జిల్లాల్లో అంగన్‌వాడీలలో బ్రేక్‌ఫాస్ట్ పథకాలను పైలట్ ప్రాజెక్టులుగా అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి 12 వేల భవనాలు మంజూరు చేయడం, మినీ కేంద్రాల అప్‌గ్రేడేషన్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు వంటి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద ఇప్పటివరకు సుమారు 8 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. జీవో విడుదలకు ముందే రిటైర్ అయిన వారికి కూడా ఈ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వేతనాల పెంపు అంశాన్ని పరిశీలిస్తున్నామని త్వరలో సానుకూల నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. అదేవిధంగా సుమారు 15 వేల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. అంగన్‌వాడీ టీచర్లకు కేంద్ర ప్రభుత్వం కేవలం 2,800 మాత్రమే అందిస్తోందని మిగతా భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తెలిపారు. జీతభత్యాల పెంపు కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో 275 మొబైల్ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్నామని తెలిపారు. త్వరలో నిపుణులు అంగన్‌వాడీ టీచర్లతో కమిటీ ఏర్పాటు చేసి అభివృద్ధి చర్యలపై మేధోమథనం నిర్వహిస్తామని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను పోషకాహార లోపం లేని జిల్లా బాల్య వివాహాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ టీచర్లు పిల్లలను తమ సొంత పిల్లలుగా భావించి సేవలు అందించాలని సూచించారు. చిన్నారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది...

చిన్నారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. అంగన్‌వాడీ సిబ్బందికి స్మార్ట్‌ఫోన్‌లు అందించడం ద్వారా సేవల సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం మహిళలు, చిన్నారుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ అంగన్‌వాడీ సేవలను ఆధునికీకరించడంలో ఈ కార్యక్రమం కీలకమని కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ అంగన్‌వాడీ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కీలకమని పేర్కొన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గంలో ఆధునిక సౌకర్యాలతో అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చామని చెంద్రుగొండ మండలం మద్దుకూరు కేరళ తరహాలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని విద్యుత్ తాగునీరు మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అన్ని కేంద్రాలకు కల్పించేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టుల విస్తరణతో సేవలు మరింత విస్తరించాయని తెలిపారు. అంగన్‌వాడీ సిబ్బందికి జీతభత్యాలు పెంపు సంక్షేమ చర్యలు మరింత విస్తరించాలని మంత్రిని కోరారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో 1954 అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ చేయడం ద్వారా ఐసీడీఎస్ సేవలు మరింత సమర్థవంతంగా అమలు అవుతాయని తెలిపారు. డేటా సేకరణ నివేదికల పంపిణీ లబ్ధిదారుల వివరాల నిర్వహణ సులభతరం అవుతుందని చెప్పారు. జిల్లాలో మొత్తం 2061 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా అన్ని అంగన్వాడీ కేంద్రాలలో విద్యుదీకరణ పనులు పూర్తి చేశామని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్నామని తెలిపారు. 197 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. పిల్లల వివరాల నమోదు పోషకాహారం పంపిణీ వంటి కార్యక్రమాల్లో ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత, జిల్లా అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా మంత్రి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాళ్లను సందర్శించి అంగన్‌వాడీ సిబ్బంది తయారు చేసిన ఆహార పదార్థాలు పిల్లలకు అర్థమయ్యే విధంగా రూపొందించిన విద్యా నమూనాలను పరిశీలించారు.





# తూప్రాన్‌లో డ్రంకెన్ డ్రైవ్ కేసు

## ఆటో డ్రైవర్‌కు రూ.10,000 జరిమానా

**తూప్రాన్, ఏప్రిల్ 10. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల సందర్భంగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న ఒక ఆటో డ్రైవర్‌ను పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ డి. నర్సింలు (తండ్రి: వెంకటయ్య) మద్యం సేవించి వాహనం నడుపుతూ తనిఖీలలో చిక్కాడు. అనంతరం అతన్ని కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి రూ.10,000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ2 యాదగిరి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాపాయం కలిగించే చర్య అని, ఇటువంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.




# తూప్రాన్‌లో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

**తూప్రాన్, ఏప్రిల్ 10. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

8వ విడత జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని తూప్రాన్‌లో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తూప్రాన్ గ్రామంలో 4 నెలల పైబడిన పశువులన్నిటికీ ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు అందించారు. ఈ సందర్భంగా మొత్తం 108 పశువులకు టీకాలు వేయడం జరిగింది. గాలి కుంటు వ్యాధి ఒక వైరస్ కారణంగా సోకే అంటువ్యాధి అని అధికారులు తెలిపారు. ఈ వ్యాధి సోకిన పశువులలో ఉత్పాదక శక్తి, పునరుత్పత్తి సామర్థ్యం తగ్గిపోవడంతో పాటు పాడి రైతులకు గణనీయమైన ఆర్థిక నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. అందువల్ల, నాలుగు నెలల వయసు దాటిన దూడలు మరియు పెద్ద పశువులకు ఏడాదికి రెండు సార్లు (6 నెలలకు ఒకసారి) తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని మెదక్ జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ వెంకటయ్య పర్యవేక్షించి, పశుపోషకులకు తగు సూచనలు అందించారు. మండల పశు వైద్య అధికారి డాక్టర్ లక్ష్మి ఆధ్వర్యంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ రమేష్, వెటర్నరీ అసిస్టెంట్ ప్రభుదాస్, సిబ్బంది రామకృష్ణ, కృష్ణ, గోపాలమిత్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పశుపోషకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ప్రయాణికులకు ఊరట... ఏర్గట్లలో చలివేంద్రం...

**ఏప్రిల్ 10 ఏర్గట్ల నేషనలిస్ట్ వాయిస్ :**

ఏర్గట్లలో చలివేంద్రం ప్రారంభమైంది. మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని సర్పంచ్ కొలిపాక ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు. ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికులు, గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, బస్టాండ్ ప్రాంతంలో రోజూ అనేక మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుండటంతో వారికి తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. గ్రామ ప్రజలు, ప్రయాణికులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవి కాలంలో ప్రజలకు ఇలాంటి సదుపాయాలు మరింత ఉపయోగకరంగా ఉంటాయని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సున్నపు లక్ష్మి శ్రీనివాస్, వార్డు సభ్యులు ఆనంద్, శ్రీకాంత్, రవి, నవీన్, సెక్రెటరీ జాకీర్ హుస్సేన్‌తో పాటు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



# రామన్నపేటలో ఉచిత మెడికల్ క్యాంప్ వృద్ధులకు అండగా డాక్టర్ రాజేంద్రప్రసాద్

**వరంగల్ ఎప్రిల్ 10 నేషనలిస్ట్ వాయిస్ :**

వరంగల్ రామన్నపేటలో 'డాక్టర్ రాజేంద్రప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో వృద్ధుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది. ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ స్వయంగా ఈ శిబిరాన్ని పర్యవేక్షించి రోగులకు వైద్య సేవలు అందించారు.

**వైద్య సేవలు మరియు పరీక్షలు**

ఈ శిబిరంలో భాగంగా సుమారు 25 మందికి పైగా వృద్ధులకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన ఉచిత పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఎలక్ట్రోలైట్ డ్రింక్ లిక్విడ్స్, ఈ.ఆర్.జెడ్.ఎల్ మరియు ఆక్టివ్-2 వంటి పరీక్షలు మరియు మందులను ఉచితంగా పంపిణీ చేశారు.

**ప్రజల గుండెల్లో దేవుడిగా.**

గత ఎన్నో సంవత్సరాలుగా నిరంతరాయంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ రాజేంద్రప్రసాద్ ని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు మరియు అనాథలు ఒక దేవుడిగా కొలుస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వారు అందిస్తున్న నిరుపేద సేవలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. తాము ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలను గుర్తించి, ఉచితంగా వైద్యం అందించినందుకు క్యాంపుకు వచ్చిన బాధితులు డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించి పేదలకు అండగా నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ ఉచిత మెడికల్ క్యాంప్‌లో ట్రస్ట్ సభ్యులు, వైద్య సిబ్బంది మరియు స్థానిక వృద్ధులు పాల్గొన్నారు.





# మూడవ రోజు ఆర్టిజెన్ సమ్మె లో పాల్గొన్న మోత్కూర్ విద్యుత్ ఆర్టిజెన్ కార్మికులు

**నేషనలిస్ట్ వాయిస్ అడ్డగూడూర్ మండలం ఏప్రిల్ 10**

యాదాద్రి జిల్లా భువనగిరి విద్యుత్ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిజెన్ సమ్మె లో భాగంగా మూడవ రోజు సమ్మెలో మోత్కుర్ సబ్ డివిజన్లోని విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యుత్ శాఖ లో మా ఆర్టిజెన్ కార్మికుల న్యాయమైన డిమాండ్ లు అమలు చేసి ప్రజల కు వెలుగులు ఇచ్చిన మేము మా కుటుంబాలలో ఈ ప్రభుత్వం వెలుగు నింపాలని లేకపోతే ఈ సమ్మె ను ఇంకా ఉధృతం చేస్తాం అని అన్నారు ఈ కార్యక్రమం లో ఆర్టిజెన్ నాయకులు పులకరం శేఖర్, తిరుమల్, ఎల్లయ్య శోభన్, శ్రీను రవి అశోక్ శ్రీను తదితరులు పాల్గొన్నారు



# గోవిందారం విద్యార్థి సాఫ్ట్ బాల్ లో జాతీయస్థాయిలో ఎంపిక

## అభినందించిన జిల్లా విద్యాధికారి రాము

**నేషనలిస్ట్ వాయిస్ బ్యూరో జగిత్యాల న్యూస్ (ఏప్రిల్ 10):**

మార్చు నెలలో మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురులో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోవిందారం మండలం భీమారం లో 8వ తరగతి చదువుతున్న సిహెచ్ విగ్నేష్ అత్యుత్తమ ప్రతిభ చుపియడంతో అతనిని ఈనెల 16 నుండి దేశ రాజధాని ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగింది ఈ సందర్భంగా విగ్నేషను జిల్లా విద్యాధికారి రాము అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి అశ్వక్ ఫిజికల్ డైరెక్టర్ ఎం ప్రశాంత్ పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర కార్యదర్శి మిట్ట పెల్లి రాజేందర్ రావు పాల్గొన్నారు



# దళిత హక్కుల పోరాట సమితి రెండవ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**సుల్తానాబాద్, ఏప్రిల్-10 నేషనలిస్ట్ వాయిస్**

దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల పదిహేడు పద్దెనిమిదవ తేదీలలో జరిగే రెండవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్, పేరుక లక్ష్మణ్, పేరుక సతీష్, క్యాదాసి రాజు, మోల్గూరి కళ్యాణ్, ఇంజపురి దేవదాస్, కల్వల మహేష్, కవ్వంపల్లి సాయినాథ్ లు , పోస్టర్ ఆవిష్కరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ తరతరాలుగా అణిచివేత అంటరానితనం వివక్షత దోపిడి పీడనాల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన ఆశేష శ్రామిక కులాల అభ్యున్నతి లక్ష్యంగా ఆవిర్భవించిన దళిత హక్కుల పోరాట సమితి అత్యంత దారుణంగా బలైపోతున్న దళితులను సామాజిక ఆర్థిక రాజకీయ ఆధిపత్యాన్ని ప్రశ్నించి అణచివేతలను ఎదిరించి సమానత్వాన్ని సాధించేందుకు గాను సంఘటితంగా చైతన్యవంతం చేయడానికి ఏకైక ప్రధాన లక్ష్యంతో దళిత సామాజిక దృక్పథంతో తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభలు వరంగల్ పట్టణంలోని పోచమ్మ మైదానం అబ్నూస్ ఫంక్షన్ హాల్ లో ఈనెల పదిహేడు పద్దెనిమిదవ తేదీలలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.డెబ్భై సంవత్సరాల స్వాతంత్ర పరిపాలనలో నేటికీ దళితులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని సమానత్వం సామాజిక న్యాయం కుల నిర్మూలన కాగితాలకే పరిమితమైందని, తాళ్లపల్లి లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత బలహీన వర్గాల హక్కుల కొరకు అభివృద్ధికి రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్లు కొన్ని సంవత్సరాలుగా పాలకులు అమలుపరుస్తున్న సరళీకరణ ఆర్థిక విధానాలు ప్రైవేటీకరణ విధానాల వలన రోజురోజుకు ప్రభుత్వ రంగ పరిశ్రమలు స్థాపన లేక ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటుకరించటం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలలో ఉపాధి కల్పించు సంస్థలు లేక కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాలు ప్రవేశపెట్టడం వలన రిజర్వేషన్ల ఉనికికే ప్రమాదం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాక్ లాగ్ ఉద్యోగుల భర్తీలో కేంద్ర ప్రభుత్వం పనితీరు ఆమోదయోగ్యంగా లేదని స్పష్టం చేశారు. వీటన్నిటికీ నిరసనగా జరిగే దళిత హక్కుల పోరాట సమితి రెండవ రాష్ట్ర మహాసభలను రాష్ట్రవ్యాప్తంగా హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. రెండు రోజుల మహాసభలలో ముందస్తు ప్రణాళిక కార్యాచరణలతో పాటు తీసుకోవలసిన జాగ్రత్తలు ఆందోళన కార్యక్రమాలను రాష్ట్ర నాయకత్వం చర్చించి పలు సంచలన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని అట్టడుగు వర్గాలు దళితులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు..




# క్యాంటీన్‌లో మిల్లెట్స్ వంటకాలు అందుబాటులోకి తేవాలి-జిల్లా కలెక్టర్ అంకిత్





**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 10(నేషనలిస్ట్ వాయిస్):**

క్యాంటీన్‌లో మిల్లెట్స్ వంటకాలు అందుబాటులోకి తేవాలని కలెక్టర్ అంకిత్ అన్నారు. ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో అందుబాటులో ఉన్న ఆహార పదార్థాలను స్వయంగా పరిశీలించారు.

క్యాంటీన్ ద్వారా తయారవుతున్న ఆహార పదార్థాల వివరాలను నిర్వహణ సిబ్బందిని అడిగి తెలుసుకున్న కలెక్టర్ కార్యాలయాలకు విచ్చేసే ఉద్యోగులు ప్రజలకు నాణ్యమైన శుభ్రమైన ఆహారం అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా సిరిధాన్యాలు(మిల్లెట్స్)తో తయారుచేసిన ఇడ్లీ దోశ వంటి ఆరోగ్యకరమైన వంటకాలను క్యాంటీన్‌లో అందుబాటులోకి తేవాలని సూచించారు. క్యాంటీన్ నిర్వహణ విధానంపై వివరాలు సేకరించి ఎన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారో తెలుసుకున్నారు. క్యాంటీన్‌లో నాణ్యమైన తాజా ఆహార పదార్థాలనే విక్రయించాలని శుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని నిర్వాహకులకు ఆదేశించారు.

ఈ సందర్భంగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ పర్యటన సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ సందర్శించారు. మహిళా సంఘాల ద్వారా తయారుచేసిన వివిధ ఆహార పదార్థాలను రుచి చూసి మహిళల స్వయం ఉపాధి అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే అభివృద్ధి మీ వెంటే

### -మహిళలు అభివృద్ధి లక్ష్యంగా ముందడుగు-నవ లిమిటెడ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### -నవలిమిటెడ్ వ్యవస్థాపకులు సూచన-నవ మహిళా సాధికార కేంద్రంలో యోగ్యత పత్రాల బహుకరణ

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 10(నేషనలిస్ట్ వాయిస్):**

మహిళలు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని మహిళలు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని నవ లిమిటెడ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నవలిమిటెడ్ వ్యవస్థాపకులు సూచించారు. పాల్వంచ నవ లిమిటెడ్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం నవ మహిళా సాధికార కేంద్రం నందు ట్యాలీ డీటీపీ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు యోగ్యత పత్రాల బహుకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిలుగా నవలిమిటెడ్ వ్యవస్థాపకులు డాక్టర్ దేవినేని సుబ్బారావు పాండ పున్నయ్య కుటుంబ సభ్యులు శారద, రాజేశ్వరి, జ్యోష్న, సునీత, పి.రాజేశ్వరి, నీలిమ, జయశ్రీ, రాణి, రమా దేవినేని పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోష్న మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగ ఏదగడానికి నవ లిమిటెడ్ కృషి చేస్తుందని మహిళలు ఈ కంప్యూటర్ పరిజ్ఞానాన్ని వినియోగిశీచుకొని భవిష్యత్తులో మరింత ముందుకు వెళ్లాలని తెలిపారు. అనంతరం ఎమ్.శ్రీనివాసరావు మహిళా సాధికార కేంద్ర ప్రతినిధి మాట్లాడుతూ 1975లో నవభారత్ సంస్థ ప్రారంభించిన నాటి నుండి సంస్థ అభివృద్ధితో పాటు పరిసర ప్రాంతాలలో మౌలిక వసతులకు ఆనాడే శ్రీకారం చుట్టిందని తెలిపారు. అందుకు ఉదాహరణ నవభారత్ ఉన్నత పాఠశాలలో సుమారు 10,000కు పైగా విద్యార్థులు ఉచిత విద్య అందుకున్నారని, 2010 నుండి "హెచ్ ఇ ఎల్ పి" అనే కార్యక్రమం ద్వారా ఇక్కడి ప్రజలకు మరింత చేరువయిందని దానిలో భాగంగా నవభారత్ కంటి వైద్య శాల నందు పది లక్షలుకు పైగా వైద్యాన్ని 55,000 మందికి పైగా కంటిశస్త్ర చికిత్సలను అందించామని అలాగే 29 గ్రామాలలో సురక్షిత మంచినీటి కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ మహిళా సాధికార కేంద్రంలో ఇప్పటివరకు 4600 మందికి పైగా వివిధ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు.డీటీపీ కోర్సులో శిక్షణ తీసుకున్న సి.హెచ్. చిద్విలాసిని మాట్లాడుతూ మహిళా సాధికార కేంద్రం తమ లాంటి వారికి ఎందరికో ఉచిత శిక్షణ అందిస్తూ ఉపాధి అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు. తను ఈ శిక్షణ అనంతరం హెచ్ ఎఫ్




సి ఎల్ లో నెలకు 12000 వేతనంతో ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి. హెచ్ శ్రీనివాసరావు సిఎస్ ఆర్ మేనేజర్, టి.అరుణ, దివ్య, శిరీష విద్యార్థులు పాల్గొన్నారు.

# హోమియోపతి వైద్య సేవలు ఉపయోగించుకోవాలి

## జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట ఏప్రిల్ 10 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి)**

ప్రభుత్వ సమీకృత ఆయుష్ వైద్యశాలలో ఆయుర్వేదిక్, యునాని, హోమియో పతి వైద్య సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.శుక్రవారం జిల్లా కేంద్రానికి అతి సమీపంలోని సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామ శివారులో గల ప్రభుత్వ సమీకృత ఆయుష్ వైద్యశాలలో ఉచిత ఆయుష్ మెగా వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ప్రభుత్వ సమీకృత ఆయుష్ వైద్యశాలలో ఆయుర్వేదిక్, యునాని, హోమియోపతి ఓపి వార్డులు మరియు మెడిసిన్ పంపిణీ కేంద్రంలోకి వెళ్ళి మెడిసిన్ తనికి చేశారు. మందులు ఇవ్వడమే కాకుండా వాటిని ఎలా వాడాలీ, ఆహారపు అలవాట్లు గూర్చి క్లుప్తంగా వివరించాలని డాక్టర్లను ఆదేశించారు. పలువురు రోగులతో మాట్లాడుతూ మోకాలి నొప్పులు, డైజేషన్ సమస్యలు ఇతరత్ర సమస్యలు ఉన్న ఈ ఆయుష్ లోనే వైద్యం చేయించుకోవాలని ఈ మందులు వాడితే పులుపు ఆహారానికి దూరంగా ఉండాలని, మొక్కజొన్న పజ్జోన్న గడ్కా మరియు రాగి జావా లాంటివి తాగితే దృఢంగా ఉంటారని మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఒక్కో వారం ఒక్కో థీమ్ తో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఈ వారం హెల్త్ వీక్ కి కేటాయించిన సందర్భంగా ఆయుష్ వైద్యశాలలో ఉచిత ఆయుష్ మెగా వైద్య శిబిరం ద్వారా ప్రజలకు ఆయుర్వేదిక్, యునాని, హోమియో పతి వైద్య సేవల గూర్చి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ ఆయుష్ వైద్యశాలలో ఆయుర్వేదిక్, యునాని, హోమియోపతి సేవలను చికిత్స మరియు ఉచితముగా మందులు అందించడం జరుగుతుందని జిల్లా కేంద్రం అతి సమీపంలో ఉన్నందున ఈ 50 పడకల ఆసుపత్రిలో 24/7 ఓపి సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.వృద్ధులకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి ఈ ఆయుష్ కేంద్రంలో వైద్యం చేయించుకుంటే తప్పకుండా నయమవుతుందని సూచించారు. ఈ




కేంద్రంలో భవిష్యత్ లో అవసరం ఉన్నవారికి సర్జరీ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు.

ఈ వైద్య శాలలో మెడిసిన్ ప్రకృతిలో దొరికే మూలికలతో తయారు చేస్తారు. కావున వైద్యం చేయించుకుంటే మందులు వాడితే ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని సూచించారు.ఆయుష్ కేంద్రం లో చేస్తున్న వైద్యం గూర్చి విస్తృత ప్రచారం చేయాలని జిల్లా కేంద్రం మరియు జిల్లా నలుమూలల నుండి వచ్చి వైద్య సేవలు ఉపయోగించుకోవాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ కడవేర్గ్ మంజుల రాజ్ నర్సు, ఆయుష్ ఆసుపత్రి సూపరింటెంట్ ఉమాదేవి, ఇతర డాక్టర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ జి ఎఫ్ ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో మట్టి కుండలు పంపిణీ

# ప్రపంచ హోమియోపతి డే వేడుకలు





**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 10(నేషనలిస్ట్ వాయిస్):**

పర్యావరణ హితాన్ని కాంక్షిస్తూ శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఆదివాసీల గ్రామమైన మోకాళ్లగుంపులో వేసవి సందర్భంగా వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ భద్రాద్రి ఉమెన్స్ గిల్డ్ విభాగం ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండలం మోకాళ్ల గుంపు ఆదివాసీల గ్రామంలో ఆదివాసీ కుటుంబాలకు వేసవిలో ఎండతాపాన్ని అధిగమించుటకు మట్టికుండలు పంపిణీ చేశారు. పుచ్చ కాయలు కూడా అందజేశారు. ప్రపంచ హోమియో దినోత్సవం సందర్భంగా ఎస్ జి ఎఫ్ ఉమెన్స్ గిల్డ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ నూరి మెహరున్నీసా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎస్ జి ఎఫ్ జిల్లా కోర్డినేటర్ జ్యోతిరాణి, రాష్ట్ర ఉపాధ్యక్షులు లోగాని శ్రీనివాస్, రాష్ట్ర కో ఆర్డినేటర్ మహమ్మద్ ఖాసీం, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమళ్ల బ్రమ్మంచారి, ఆర్గనైజింగ్ కార్యదర్శి కళ్యాణి, జిల్లా కోశాధికారి సమ్మయ్య, ఎస్ జి ఎఫ్ ప్రతి నిధులు నసీమ్ పాషా, గౌస్యా, చుంచు అంజమ్మ, నాగభూషణం, శనగ రామచందర్ రావు,థామస్, ఆశా వర్కర్స్ శంకరమ్మ, యశోద తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ నూరిమెహరూన్నిసా, ఆమె మాతృమూర్తి ఏస్కె గౌస్యా లకు ఘనంగా సన్మానం చేశారు.

# తూప్రాన్ లో ఆయుర్వేద ఆసుపత్రిలో ఘనంగా ప్రపంచ హోమియోపతి దినోత్సవం

### -ఘనంగా హోమియోపతి పితామహుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడ్రిక్ సామ్యేల్ హనెమన్ జయంతి

### దీర్ఘకాలిక వ్యాధులకి శాశ్వత పరిష్కారం-తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రా రెడ్డి

**తూప్రాన్, ఏప్రిల్,10. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

హోమియోపతి పితామహుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడ్రిక్ సామ్యేల్ హనెమన్ జయంతి సందర్భంగా ప్రతి ఏటా ఏప్రిల్ 10వ తేదీన ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని జరుపుకుంటారు.తూప్రాన్ లోనీ ఆయుర్వేద ఆసుపత్రిలో శుక్రవారం ఉదయం ఘనంగా ప్రపంచ హోమియోపతి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ షిర్డీ సాయి సేవా ట్రస్ట్ భవన్ లో జగదీష్ ఆర్య ఆధ్వర్యంలో యోగ ఆసనాలు, ప్రాణాయామం, సూర్యనమస్కారములు తదితర వ్యాయాములు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ హోమియోపతి పితామహుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడ్రిక్ సామ్యేల్ హనెమన్ జయంతి పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశాల మేరకు తూప్రాన్ లో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. హోమియోపతి మందులు దీర్ఘకాలిక వ్యాధులకి శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. హోమియోపతీ అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలో ఉన్న ఒక వైద్యవిధానం అని జర్మన్ దేశానికి చెందిన డా. క్రిస్టియన్ ఫ్రెడ్రిక్ సామ్యేల్ హనెమన్ అనే ఫిజిషియన్ 1796లో ఈ వైద్యవిధానాన్ని కనిపెట్టాడు అని తెలిపారు. మలేరియా వ్యాధి నివారణకు సంకోనబెరడుతో చేసిన మందువాడుతారని తెలుసుకున్న హనెమన్ ఆ బెరడు మలేరియాను ఏ విధంగా నివారిస్తుందో తెల్సుకోవాలనుకున్నాడు అని అన్నారు. అందుకోసం సింకోనా బెరడుతో కషాయం తయారు చేసుకొని తనమీద తన స్నేహితులమీద ప్రయోగాలు జరిపి, ఏ ఔషదమైతే ఆరోగ్యవంతునిలో ఒక వ్యాధి లక్షణాలను కలుగజేస్తుందో ఆ లక్షణాలున్న వ్యాధికి ఆ ఔషదం ఇచ్చినప్పుడు వ్యాధి నయమవుతుందని తెలుసుకున్నాడుఅని తెలిపారు. తన ప్రయోగ ఫలితాలను గురించి 1976లో లాన్సెట్ జర్నల్లో ప్రచురించడంతోపాటు, ఈ నూతన వైద్య విధానికి హోమియోపతి గా నామకరణం చేశాడు అని అన్నారు. ప్రస్తుతం వైద్య విధానాల్లో హోమియోపతి వైద్యం రెండవ స్థానంలో ఉందన్నారు. 1813 సంవత్సరంలో జర్మనీలో టైఫాడ్ జ్వరం వచ్చినప్పుడు హోమియోపతి వైద్యంద్వారా ఆ వ్యాధి అరికట్టబడింది. 66 దేశాల్లో ఈ హోమియోపతి వైద్యం ప్రాచుర్యంలో వుండగా, భారతదేశ జనాభాలో 38 శాతం ప్రజలు ఈ వైద్యాన్ని పొందుతున్నారు. ఆయుర్వేద ఆసుపత్రి లు తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్ తరవాత తూప్రాన్ లోనే పది పడకల ఆయుర్వేద ఆసుపత్రి ఉందన్నారు. ప్రపంచ హోమియో దినోత్సవ సందర్భంగా యోగా కార్యక్రమం అలాగే యోగవాక్




నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జయచంద్రరెడ్డి, తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, విద్యుత్ శాఖ ఎడిఈ జగదీశ్వర్ ఆర్య, యాధాగౌడ్, ఆయుర్వేద ఆసుపత్రి సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాణి శర్మ, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ బ్లెస్సి, ఫార్మసిస్ట్ వెంకటేశ్వర్ గౌడ్, సురేష్, సౌజన్య, శ్రీనివాస్, కవిత, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# “దొంచందలో లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ”

**ఏప్రిల్ 10 నేషనలిస్ట్ వాయిస్ ఏర్గట్ల:**

మండలంలోని దొంచంద గ్రామంలో ముఖ్య మంత్రి సహాయనిధి (సీఎం ఆర్ఎఫ్) చెక్కులను శుక్రవారం లబ్ది దారులకు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన పుట్టి గంగాధర్, చాకలి చిన్న రాజన్న, మామిడి నర్సయ్య, సుంకేట సుదర్శన్, రెబస్ చిన్న అంజయ్య, మండోజ్జి రజితలకు ఈ సహాయం అందింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని చెక్కులను పంపిణీ చేశారు. చెక్కుల మంజూరుకు కృషి చేసిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్‌కు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు పెద్దిరెడ్డి లింగారెడ్డి, ఏయంసి డైరెక్టర్ కే లింగారెడ్డి, ఇప్ప మాలా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.









# ఆపన్న హస్తం అందించిన పాత విద్యార్థులు

**తొర్రూర్ ఏప్రిల్ 10నేషనలిస్ట్ వాయిస్**

తొర్రూర్ జెడ్ పి ఎస్ ఎస్ హైస్కూల్ 1985–86 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. మడిపల్లి గ్రామానికి చెందిన తమ క్లాస్ మేట్ మహంకాళి మైసయ్య అకాల మరణం చెందగా, అతని కుటుంబం ఎదుర్కొంటున్న పేదరికాన్ని చూసి సహాధ్యాయులు అందరూ చలించిపోయారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో అందరూ కలిసి రూ. 52,000 నగదుతో పాటు, 25 కేజీల బియ్యం మరియు నిత్యావసర కిరాణా సామాగ్రిని సేకరించి ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వల్లపు మధుసూదన్, తాటికాయల సురేందర్, పెరుమాండ్ల రవి, రామ్మోహన్ రెడ్డి, సర్పి వెంకన్న, బందు శీను, కృష్ణమూర్తి, కొమరమల్లు, వెంకన్న, మల్లయ్య, అల్లా బాస్ తదితరులు పాల్గొన్నారు.

# పురుషుల త్యాగాలపై ఆలోచన రేకెత్తించిన వ్యాసం

### పురుషుల భావోద్వేగాలపై కొత్త దృష్టి

**పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్ 10 ( నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**



పురుషుల జీవితం, వారి త్యాగాలు, కష్టాలు, ప్రేమ గురించి ఒక మహిళ రాసిన వ్యాసం ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో విస్తృత చర్చకు దారి తీసింది. ఈ వ్యాసం ద్వారా పురుషులు కుటుంబం కోసం, ప్రేయసి కోసం, పిల్లల కోసం ఎంతగా శ్రమిస్తారో, ఎంతగా త్యాగం చేస్తారో హృదయాన్ని తాకే విధంగా వివరించబడింది. వ్యాసంలో పురుషులు తమ వ్యక్తిగత సంతోషాలను పక్కన పెట్టి కుటుంబ సభ్యుల ఆనందం కోసం నిరంతరం కష్టపడతారని పేర్కొనబడింది. ఆర్థిక బాధ్యతలు, సామాజిక ఒత్తిళ్లు, కుటుంబ అవసరాలు వంటి అంశాలను భుజాన వేసుకుని జీవితాన్ని ముందుకు నడిపించే విధానం స్పష్టంగా చూపించబడింది. అలాగే, పురుషులు ఎదుర్కొనే మానసిక ఒత్తిడి, భావోద్వేగ భారం గురించి కూడా ఈ వ్యాసం లోతుగా విశ్లేషించింది. బాధ, కష్టం, నిరాశ వంటి భావాలను బయటకు వ్యక్తపరచకుండా, వాటిని తమలోనే దాచుకునే స్వభావం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించబడింది. ఈ వ్యాసం ద్వారా సమాజంలో పురుషులపై ఉన్న సాధారణ అభిప్రాయాలను మార్చే ప్రయత్నం కనిపించింది. పురుషులు కూడా భావోద్వేగాలతో నిండిన మనుషులే, వారికి కూడా ప్రేమ, బాధ, ఆవేదన ఉంటాయని స్పష్టంగా తెలియజేయబడింది. ఈ నేపథ్యంలో, ఈ వ్యాసం చదివిన పాఠకులు పురుషుల జీవితాన్ని కొత్త కోణంలో అర్థం చేసుకునే అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. కుటుంబ వ్యవస్థలో పురుషుల పాత్రను మరింత గౌరవంతో చూడాలని సామాజిక వర్గాలు సూచిస్తున్నాయి.

# కళాకారుల అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలని మెమోరాండం

**ఇబ్రహీంపట్నం, 10 ఏప్రిల్ నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, ఈరోజు తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్మన్ వెన్నెల గద్దర్ కి తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు ఉద్యమకారుల కుటుంబాలకు అలాగే దగాపడ్డ కళాకారులకు ప్రస్తుత ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా కళాకారులు అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలని వెన్నెల గద్దర్ తరపున ప్రభుత్వాన్ని తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ సాధన సమితి వ్యవస్థాపకులు కోరే సాయిరామ్, బుల్లెట్ వెంకన్న, రిటైర్డ్ ఎంప్లాయ్ లేబర్ కమిషనర్ భారతి వరలక్ష్మి, తదితరులు పాల్గొనడం జరిగింది.



# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ , ఏప్రిల్ 10.**

బయ్యారం మండలంలో జిల్లా వ్యవసాయ అధికారి బి.సరిత శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా బయ్యారం గ్రామంలోని మన గ్రోమోర్ సెంటర్,శ్రీ లక్ష్మీ గణేష్ ఎరువుల దుకాణం, కొత్తపేట గ్రామంలోని మదీనా ట్రేడర్స్, మరియు కంబాలపల్లి సోసైటీ వద్ద ఎరువుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు.ఎరువుల నిల్వలు,విక్రయ విధానం రైతులకు సరఫరా పరిస్థితులను సమీక్షించారు.ఈ సందర్భంగా మండలంలోని ఎరువుల డీలర్లు ఎవరూ కలుపు మందు ‘పారాక్వాట్ ను విక్రయించకూడదని ఆదేశించారు.అనంతరం కస్తూరినగరం,కంబాలపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కొనుగోలు ప్రక్రియ,తేమ శాతం పరీక్షలు,తూకం విధానం రైతులకు చెల్లింపులను పరిశీలించారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో మండల వ్యవసాయ అధికారి కే.రాజు,విస్తరణ అధికారులు ఫయాజ్,నాగరాజు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# సీఎం రిలీఫ్ ఫండ్ ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి

- ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య
- ఆరుట్లలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**ఇబ్రహీంపట్నం, 10 ఏప్రిల్ నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, సీఎం రిలీఫ్ ఫండ్ సాయాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ ఆరుట్ల మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య అన్నారు. శుక్రవారం రోజున ఆరుట్ల గ్రామానికి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆరుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు నూకం బాలరాజు చిందం శ్రీశైలంల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య మార సురేష్ అంతటి రాజుగౌడ్ వార్డు సభ్యులు ఎండి ఇమ్రాన్ దేవాలయ కమిటీ సభ్యులు వెదిరే రమణారెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా బుట్టి కృష్ణ మార లక్ష్మణ్ కంబాలపల్లి బుగ్గరాములు వస్పరి కుమార్ ఎండి గాలేబ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు బుడిగల పరమేష్ చీమర్ల గణేష్ యూత్ కాంగ్రెస్ మండల నాయకులు దాసరమోని అశోక్ ఎండి అశ్రఫ్ ఆడెపు మధు తరుణ్ కుమార్ సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



## న్యాయ సేవా ప్రజా చైతన్య సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి పుచ్చుల నాగేష్ కు జన్మదిన శుభాకాంక్షలు

**ఆర్మూర్ ఎప్రిల్ 10 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**



న్యాయ సేవా ప్రజా చైతన్య సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి, ప్రముఖ సామాజిక కార్యకర్త పుచ్చుల నాగేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని సంస్థ రాష్ట్ర కమిటీ ఘనంగా శుభాకాంక్షలు తెలిపింది. ఈ మేరకు సమితి వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు చాపల కిరణ్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు.సమాజంలో అణగారిన వర్గాల గొంతుకగా నిలుస్తూ, సమాచార హక్కు చట్టం ఆర్టిఐ పై ప్రజల్లో చైతన్యం నింపడంలో నాగేష్ పోషిస్తున్న పాత్ర అభినందనీయమని కొనియాడారు. జిల్లా వ్యాప్తంగా అనేక అవగాహన సదస్సులు నిర్వహిస్తూ, సామాన్యులకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ ఎందరో యువకులకు ఆయన మార్గదర్శకుడిగా నిలిచారని పేర్కొన్నారు. నిబద్ధత కలిగిన ఉద్యమకారుడి గా, నిరంతరం ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న పుచ్చుల నాగేష్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉంటూ ప్రజల గుండెల్లో చిరంజీవి గా నిలవాలని ఆకాంక్షించారు.రాష్ట్ర కమిటీ సభ్యులు సమితి ప్రతినిధులు పుచ్చుల నాగేష్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు.

## రామాలయాన్ని పరిశీలించిన ఎండోమెంట్ అధికారులు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఏప్రిల్ 10.**

బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీలో గంధంపల్లి కోదండ రామాలయాన్ని 43 రిజిస్ట్రేషన్ చేయడానికి ఎండోమెంట్ అధికారులు పలు అంశాలను పరిశీలించారు. సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ ఆలయ రిజిస్ట్రేషన్ కోసం అధికారులను అభ్యర్థించగా ఆలయ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొరకు మర్రిగూడెం వెంకటేశ్వర స్వామి దేవాలయ ఈవో సత్యనారాయణ,ఎండోమెంట్ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్ శ్రీ కోదండ రామాలయాన్ని సందర్శించి 43 రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా ఆస్తి వివరాలు,యాజమాన్య హక్కులు, ఇతర సంబంధిత పత్రాలను,ఆలయ కమిటీ ఏర్పాటు వివరాలను పరిశీలించారు. ఆలయ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అధికారులు సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ ప్రవీణ్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రావి వీరభద్ర రావ,వార్డు సభ్యులు చల్ల సురేష్, గ్రామ పెద్దలు కండిపినేని సుధాకర్,అవిన్నేని వెంకటేశ్వరరావు,దేవినేని వెంకటరామరాజు, పెండ్యాల శ్రీనివాసరావు,కొత్తపల్లి వెంకటేశ్వర్లు,వడ్డే ఉదయ్ కుమార్, నిమ్మల మల్లికార్జున్,పెనుగొండ నరేష్, ఆలయ అర్చకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# జూన్ 2 నాటికి పీఆర్సీ ప్రకటించాలి

- పెండింగులో ఉన్న బిల్లులను, ఐదు డీఏ లను వెంటనే విడుదల చేయాలి.
- ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీజీఈ జేఏసీ కార్యాచరణ.
- ఏప్రిల్ 17న తాహాసీల్దార్లకు మెమోరాండం సమర్పణ
-మే 5వ తేదీన కలెక్టర్లకు వినతిపత్రం అందజేత.
- తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ విస్తృతస్థాయి సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం.
- తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యక్షన్ కమిటీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ ఓడనాల రాజశేఖర్.

**దండేపల్లి ఏప్రిల్-10(నేషనలిస్ట్ వాయిస్ )**

జూన్ 2వ తేదీ నాటికి ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ ఓడనాల రాజశేఖర్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ కార్యాచరణ ఉంటుందన్నారు. 2026 జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలుతో పాటు పెండింగులో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) విస్తృతస్థాయి సమావేశం హైదరాబాద్ లో జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు, పరిష్కార మార్గాలపై జేఏసీ భాగస్వామ్య సంఘాల ప్రతినిదులు అందరూ సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. అయితే అనేక డిమాండ్లలో ప్రభుత్వం సత్వరం పరిష్కరించాల్సిన పలు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని ఈ విస్తృతస్థాయి సమావేశంలో ఎకగ్రీవంగా తీర్మానించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ రాజశేఖర్ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలనని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ జారీ చేసి తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు ఉద్యోగులు, వారి కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారుతుందన్నారు. అలాగే సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నియామకమైన ఉద్యోగులకు వెంటనే ఓపీఎస్ విధానమును అమలు చేయాలన్నారు. పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసుల ఉద్యోగ నియామక సమస్యను సత్వరం పరిష్కరించాలని కోరారు. అలాగే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. త్వరలో జనాభా లెక్కల కార్యక్రమం ఉన్నందున ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్ల పరిష్కారమే లక్ష్యంగా ఈ రోజు టీజీఈ జేఏసీ ప్రత్యక్ష కార్యాచరణ ప్రకటించడం జరిగిందని లచ్చిరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 17న మండల, డివిజన్ కేంద్రాల్లో భోజన విరామ సమయంలో తహసీల్దార్లకు మెమోరాండంలు ఇచ్చి ప్రభుత్వానికి నివేదిక చేరేలా చూడటం జరుగుతుందని, మే 5న జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లుకు వినతి పత్రాలు అందజేయడంతో పాటు ప్రభుత్వాన్ని ఒప్పించే బాధ్యతను తీసుకుంటామని తెలిపారు. జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో టీజీఈ జేఏసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఓడనాల రాజశేఖర్, తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జనరల్ సెక్రటరీ కె. రామకృష్ణ, తెలంగాణ తహసీల్దార్ల అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. రాములు, జనరల్ సెక్రటరీ రమేష్ పాక, సెక్రటరీ జనరల్ పూల్ సింగ్, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బాణాల రాంరెడ్డి, టీజీఆర్ఎస్ఏ ఉపాధ్యక్షులు భిక్షం,





రాష్ట్ర కోశాధికారి మల్లేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు రాధ, తెలంగాణ ప్రాంత ఉద్యోగ సంఘం అధ్యక్షులు కె. హన్మంత్ రావు, తెలంగాణ కమర్షియల్ టాక్స్ అసోసియేషన్ అధ్యక్షులు దేవేందర్, తెలంగాణ అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జీ. కృపాకర్, తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె. రాములు, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు డా.జి. నిర్మల, తెలంగాణ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు అశ్వద్దామ రెడ్డి, తెలంగాణ సీపీఎస్ ఎంప్లాయిస్ అధ్యక్ష, కార్యదర్శి దర్శన్ గౌడ్, ఉపేందర్ రావు, తెలంగాణ మెడికల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎన్ రాబర్ట్ బ్రూస్, తెలంగాణ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ అధ్యక్షులు డా.కత్తి జనార్ధన్, తెలంగాణ డీజేబుల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు హాబీబ్ మస్తాన్, తెలంగాణ జీపీవో అసోసియేషన్ అధ్యక్షులు గరికే ఉపేందర్ రావు, తెలంగాణ జ్యూడిషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. వీ. సుభాష్, సెకండరీ గ్రేడ్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, జీ.హెచ్.ఎమ్.సీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు ఉద్దరి గోపాల్, తెలంగాణ డివిజనల్ అకౌంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు సీహెచ్.రవి, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ అధ్యక్షులు ఎస్. నర్సింహులు, తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఫిమేల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు రొక్కం దేవిక, తెలంగాణ ప్రభుత్వ ఫార్మాసి ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి. సుదర్శన్ గౌడ్, టీజీబీసీ ఉపాధ్యాయ సంఘం ఎం. చంద్రశేఖర్ గౌడ్, ఎస్సి, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు కొంగల వెంకట్, తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కె.సాయిరెడ్డి, తెలంగాణ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు పి. లక్ష్మయ్య, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ అధ్యక్షులు ఎస్. నర్సింహులు, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ టీచర్, లెక్షరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆవుల శ్రీధర్, ప్రైమరీ స్కూల్ టీచర్స్ యూనియన్ అధ్యక్షులు శిరందాస్ రాందాస్, తెలంగాణ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు డా.రామకృష్ణ, ట్రైబల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరికృష్ణ, తెలంగాణ ఎస్సి ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు సందీప్ కుమార్, మైనార్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ మొయినుద్దీన్, టెక్నికల్ ఎడ్యుకేషన్ బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ కుమార్, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీకాంత్, తెలంగాణ లాంగ్వేజ్ కల్చరర్ డిపార్టుమెంట్ అసోసియేషన్ అధ్యక్షులు హేమలత, తెలంగాణ సీడ్ కార్పొరేషన్ అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ కుమార్, హెచ్.ఎమ్.డబ్ల్యూ.ఎస్. అండ్ ఎస్.బీ.ఈ.డబ్ల్యూ.ఏ. అధ్యక్షులు సుగంధిని, స్పోస్ ఫోరమ్ అధ్యక్షులు వివేక్ తో పాటు అనేక సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## గ్యాస్ గోడౌన్ ను తనిఖీ తహశీల్దార్ నాగరాజు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఏప్రిల్ 10.**

మండలంలోని గ్యాస్ పంపిణిలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ నాగరాజు హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం బయ్యారం మండలం కేంద్రంలోని రాజరాజేశ్వరి ఎచ్ పి గ్యాస్ ఏజెన్సీ లో బుకింగ్,గోడౌన్లో నిల్వ, డెలివరీ గురించి అడిగి తెలుసుకున్నారు.పలు రికార్ధులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గ్యాస్ అధిక ధరలకు అమ్మితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.గ్యాస్ అక్రమంగా నిల్వ ఉంచిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.మండల ప్రజలందరూ ఇబ్బంది లేకుండా గ్యాస్ తీసుకోవచ్చాన్నారు.గ్యాస్ నిల్వలు సరిపడా ఉన్నందున ప్రజలు ఎటువంటి ఆందోళన గురి కావద్దని వంట గ్యాస్ వినియోగదారులకు సూచించారు.ఆన్లైన్ లో బుక్ చేసుకొన్న వారికి నిర్ణిత గడువులోపల గ్యాస్ మీ ఇంటి వద్దకే గ్యాస్ ఏజెన్సీ వారు డెలివరీ చేస్తారన్నారు.ప్రజల ఎవరు ఆందోళన చెంద వలసినఅవసరం లేదన్నారు.తహశీల్దార్ వెంట ఆర్ఐలు ఉపేందర్,సందీప్ తదితరులు ఉన్నారు.



## పేదింటి ఆడపడుచు పెళ్లికీ ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే

**జన్నారం10ఏప్రిల్ (నేషనలిస్ట్ వాయిస్)**

నిరుపేద యువతి పెళ్లికి ఖానాపూర్ ఎమ్మెల్యే పటేల్ వెడ్మఫౌండేషన్ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సహాయం అందించారు. జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద యువతి భీమనపల్లి నాగలక్ష్మి వివాహ నిశ్చయించడం జరిగిందని సమాచారం తెలియడంతో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ ఫౌండేషన్ ద్వారా పదివేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించాలని సూచించడంతోఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు,సర్పంచ్ రవి నాయక్, ఉప సర్పంచ్ వేముల నాగేష్,గోల్కొండ రాజన్న,కోవ శాంతయ్య,రేగుంట ప్రదీప్, కామెర శివాజీ,ఎండి సల్లావుద్దీన్, గోల్కొండ రామన్న,గుండ లచ్చన్న,వేముల శంకరయ్య,గుండా నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి సమాచారం ఇవ్వండి డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం - సీఐ అశోక్ రెడ్డి

**(నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ 10, పినపాక ప్రతినిధి.**



అశ్వాపురం మండల పోలీస్ శాఖ యువత ఆరోగ్యం, భద్రత మరియు భవిష్యత్తును కాపాడటానికి గంజాయి వినియోగం మరియు అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడానికి కట్టుబడి ఉంది. డ్రగ్స్ దుర్వినియోగం ఒక తీవ్రమైన సామాజిక సమస్య. ఇది నిశ్శబ్దంగా యువత జీవితాలను నాశనం చేస్తూ కుటుంబాలను బలహీనపరుస్తుంది మరియు వ్యక్తులను నేరాల వైపు నడిపిస్తుంది. మన మండల ప్రజలకు సురక్షితమైన, డ్రగ్స్ రహిత వాతావరణాన్ని కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యాలలో ఒకటి.గంజాయి లాంటి మహమ్మారి నుండి మన ఉరిని, యువత భవిష్యత్తుని కాపాడేందుకు గంజాయి వినియోగం లాంటి కార్యకలాపాలను గుర్తించి పూర్తిగా అరికట్టడానికి ప్రజల సహకారం ఎంతో అవసరం. బాధ్యత గల పౌరులు, యువజన నాయకులు, గ్రామ పెద్దలు మరియు ప్రజాప్రతినిధులు సమాజాన్ని రక్షించడంలో కీలక పాత్ర పోషించగలరు. అందువల్ల అశ్వాపురం మండల పోలీస్ శాఖ ప్రజలందరినీ గంజాయి వినియోగదారులు లేదా సరఫరా చేసే వ్యక్తుల గురించి విశ్వసనీయ సమాచారం అందించాలని కోరుతోంది. పోలీసులకు చర్యలు తీసుకునేందుకు ఉపయోగపడే సమాచారాన్ని అందించిన వారికి మేంచి బహుమతి ఇవ్వబడుతుంది. సమాచారం ఇచ్చే వ్యక్తి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి. ప్రజలు తమ సమాచారం ఈ ప్రత్యేక మొబైల్ నంబర్ ద్వారా అందించవచ్చు: 887126 82093 రి.మీ చిన్న సమాచారం ఒక పెద్ద మార్పును తీసుకురాగలదు. మన యువతను కలిసి అశ్వాపురం మండలాన్ని పూర్తిగా డ్రగ్స్ రహిత మండలంగా కాపాడుకుందాం మార్చుకుందాం. ఇట్లు అశ్వాపురం పోలీస్ శాఖ.

# మొక్కజొన్న కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం

- ప్రతి గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి
- లేనియెడల రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తాం
- సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కు మెమోరాండం అందజేత

**జనగామ జిల్లా, ఏప్రిల్10**

**(నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

మొక్కజొన్న కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని జనగామ పాలకుర్తి మండలంలోని ప్రతి గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కమిటీ సభ్యులు సోమసత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ప్లే కార్డ్స్ తో ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ ఎస్ సరస్వతికి అందజేశారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ.. మొక్కజొన్న కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, మొక్కజొన్న రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు, ప్రతి గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసి కనీస మద్దతు ధర రూపాయలు 2400 అందే విధంగా చూడాలన్నారులిరైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని, మొక్కజొన్న చేనులు కోసి మొక్కలు అమ్మకానికి నెల రోజుల నుండి



గ్రామాలలో రైతులు ఎదురుచూస్తున్నారని కానీ పాలకుర్తి గ్రామంలో ప్రారంభం చేసి చేతులు దులుపుకున్నారని వారు అన్నారు. ప్రభుత్వం మొక్కజొన్నలు కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం వహించడం వలన మొక్క జొన్నలు నల్లబడి పోతున్నాయని నల్లబడిందని పేరుతో మార్కెట్లో తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారని దానివలన ఆరు నెలలుగా రైతులు కష్టపడి పంట పండిస్తే ఈ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా రైతులను మోసం చేస్తుందన్నారు. రైతులు గ్రామాలలో ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముకుంటుండగా సరియైన ధర చెల్లించకుండా కొనుగోలు చేస్తున్న చిల్లర కాంటాలను రద్దు చేయాలన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించి ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని లేనియెడల రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో బచ్చు శ్రీలత, కౌడగాని మల్లేష్, పోష బోయిన రవి, బొంకూరి సోమయ్య, వంగాల ఎల్లయ్య, బొంకూరు యాదగిరి, ప్రతాప్, శివరాత్రి ప్రశాంత్, నకిర్తి బీరప్ప, దామర సోమయ్య తదితరులు పాల్గొన్నారు

# చింతగూడలో ఆధార్ క్యాంపు మరో మూడు రోజులు పెంపు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 10 ఏప్రిల్ (నేషనలిస్ట్ వాయిస్ )**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల పరిధిలోగల చింతగూడ గ్రామపంచాయతీలో గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న ఆధార్ క్యాంప్ ను మరో మూడు రోజుల పాటు పెంచడం జరిగిందని మంచిర్యాల జిల్లా పోస్టల్ అడిషనల్ సూపర్డెంట్ రామారావు తెలిపారు. శుక్రవారంచింతగూడ లో నిర్వహిస్తున్నఆధార్ క్యాంపును సందర్శించిన మంచిర్యాల జిల్లా పోస్టల్ అడిషనల్ సూపర్డెంట్ రామారావు ప్రజల నుంచి స్పందన ఎక్కువగా ఉండడంతో చింతగూడలో ఆధార్ క్యాంపును మరో మూడు రోజులు పెంచ వలసిందిగా సర్పంచ్ సుతారి సుమలత, జన్నారం మండల ప్రజా పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు సుతారి వినయ్ కుమార్ లు కోరడంతో ఆయన స్పందిస్తూ వీలైనంత తొందరగా ఆధార్ కార్డు క్యాంపు ను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని సూచిస్తూ మూడు రోజులపాటు పెంచుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుతారి సుమలత, మాజీ వైస్ ఎంపీపీ వినయ్ కుమార్ చింతగూడ గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.



# మీర్జంపేటలో సీసీ రోడ్డు పనుల పరిశీలన

**పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్ 10 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

కాల్వశ్రీరాంపూర్ మండలం మీర్జంపేట గ్రామంలో గౌడ సంఘం హాల్ నుండి కొత్త గ్రామపంచాయతీ కార్యాలయం వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ పోశాల శైలజ–సదానందం గౌడ్‌తో కలిసి మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పరిశీలించారు.గ్రామాభివృద్ధి భాగంగా చేపట్టిన ఈ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో, సమయానికి పూర్తి చేయాలని వారు సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయం కల్పించడం కోసం ఈ సీసీ రోడ్డు కీలకంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పనుల అమలులో ఎలాంటి లోపాలు లేకుండా పారదర్శకంగా కొనసాగించాలని, గ్రామస్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణం జరగాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గజనవేన, పెగడపల్లి సర్పంచ్ ఆరెల్లి రమేష్ సదయ్య, శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మదాసి సతీష్, మీర్జంపేట మాజీ ఎంపీటీసీ మొగిలి సదానందం తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై పనుల పురోగతిని పరిశీలించారు.





# మంచరామి అంగన్వాడీలో సేవామూర్తి కార్యక్రమం

**సుల్తానాబాద్, ఏప్రిల్-10 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మండలం మంచిరామి గ్రామ అంగన్వాడీ లో సేవా మూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం సర్పంచ్ ఉప్పు లక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడి లో విద్యనుభ్యశిస్తున్న చిన్నారులకు వారి తల్లిదండ్రులకు పోషకాహారం అందించారు. గర్భిణీ స్త్రీలకు వివిధ పోషకాలు అందించే గుడ్లతో పాటు ఆహారాన్ని అందించారు. చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం చేపట్టారు. చిన్నారుల కు విద్యాబుధులు అంగన్వాడి పాఠశాల నుండి ప్రారంభించాలని సర్పంచ్ తల్లిదండ్రులకు టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ల తో పాటు ఆశ వర్కర్ చిన్నారులు గర్భిణీ స్త్రీలు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..



# మొక్కజొన్న కొనుగోలు పరిమితిని ఉపసంహరించుకోవాలి

- మొత్తం పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి
- ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి వెంకటేశ్వర్లు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఏప్రిల్ 10.**



బయ్యారం మండల వ్యాప్తంగా రబీలో సాగు చేసిన మొక్కజొన్న పంటను ప్రభుత్వం ఎకరాకు 26 నుండి 28 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పడం రైతాంగానికి అరిచేతిలో బెల్లం పెట్టి మోచేత్తో నాకమని చెప్పిన సందంగా ఉందని అఖిలభారత రైతు కూలి సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు.రైతులు మండుటెండల్లో కష్టపడి పంటలు పండిస్తే అధిక దిగుబడులు సాధించిన రైతులను అభినందించాల్సింది పోయి ఎకరాకు 27 కింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామని ఆంక్షలు విధించమంటేనే రైతులను ప్రైవేటు వ్యాపారస్తులు ఇష్టం వచ్చినట్లుగా దోపిడీ చేయుటకు మార్గం సుగం చేయడమేనని ఏద్దేవా చేశారు. ఎకరాకు 45 క్వింటలు పండిన పంటకు పెట్టుబడి ఖర్చులు,లేబర్ చార్జీలు తదితర ఖర్చులు పోను రైతాంగానికి పదివేలు మాత్రమే మిగులుబాటవుతుందని అన్నారు. ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలుపై ఆంక్షలు విధించడం వలన రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు.వ్యవసాయ,మార్క్ ఫైడ్ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో సాగుదారులు తీవ్రంగా నష్టపోతున్నారు.క్రాఫ్ట్ బుకింగ్ ఆధారంగానే కొనుగోలు చేస్తామని అధికారులు చెబుతూ బాధ్యత నుండి తప్పించుకుంటున్నారు.అధిక దిగుబడులు సాధించిన రైతులకు ఈ ఆంక్షలు శాపంగా మారి రైతాంగం ప్రైవేట్ వ్యాపారస్తుల దోపిడికి గురవుతూ చేసిన కష్టానికి ఫలితం రాక అప్పుల ఊబిలోకి నెట్టబడతారని అన్నారు.ప్రభుత్వం,జిల్లా అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్ చేస్తుందన్నారు.

# రోడ్డు వెడల్పులో అడ్డుగా ఇల్లు ప్రమాదకర మలుపు వద్ద తొలగించాలని విజ్ఞప్తి

**(నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ 10, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం: మండల కేంద్రంలోని ప్రధాన రహదారి, గొందిగూడెం, మొండికుంట వరకు వెళ్లే ప్రధాన రహదారిపై ఆయుర్వేద హాస్పిటల్ వద్ద ఉన్న ఒక ప్రమాదకర మూలమలుపు వద్ద రోడ్డు వెడల్పులో అడ్డుగా ఉన్న ఇల్లు ప్రమాదాలకు కారణమవుతోందని స్థానిక గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ మలుపు వద్ద రహదారి సరిగా కనిపించకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయంలో మరియు భారీ వాహనాలు వెళ్లేటప్పుడు ప్రమాదం సంభవించే అవకాశం ఎక్కువగా ఉందని పేర్కొన్నారు.ఇప్పటికే పలుమార్లు చిన్నపాటి ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, పెద్ద ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. రహదారి వెడల్పు కార్యక్రమంలో భాగంగా అడ్డుగా ఉన్న ఆ ఇంటిని తొలగించి, మలుపును సరిచేయాలని సంబంధిత అధికారులకు విన్నపం చేశారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.






# ఏప్రిల్ 13 నుండి 18 వరకు "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా వారోత్సవాలు

**(నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ 10, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం : ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 13 నుండి 18 వరకు "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో మండలఅధికారులు సమావేశమై కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు పలు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పాఠశాలలు, కాలేజీలలో అవగాహన సదస్సులు, గ్రామాల్లో గ్రామ సభలు, ర్యాలీలు నిర్వహించి ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు చైతన్యం కల్పించనున్నట్లు వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సూర్య ప్రకాష్, ఎంపీడీవో ముత్యాలరావు, సిఐ అశోక్ రెడ్డి, ఎంఈఓ వీరస్వామి, మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన, ఎస్సై రాజేష్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.






# 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా గర్భాశయ క్యాన్సర్ నివారణ ( హెచ్ పి వి) టీకాలు

## - పి హెచ్ సి డాక్టర్.విజయ్ కుమార్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఏప్రిల్ 10.**

బయ్యారం మండలంలో హ్యూమన్ పాపిల్లోమావైరస్ (హెచ్ పి వి) టీకా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మండల వైద్యాధికారి విజయ్ కుమార్ తెలిపారు..మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ తో పాటు,నివారించదగిన మరికొన్ని రకాల క్యాన్సర్లను అరికట్టడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో (హెచ్ పి వి) టీకాలు ఉచితంగా అందించబడుతుందన్నారు.మన దేశంలో నమోదయ్యే 80 శాతం గర్భాశయ క్యాన్సర్ కేసులకు కారణమైన హై–రిస్క్ రకాల హ్యూమన్ పాపిల్లోమా వైరస్,గర్భాశయ క్యాన్సర్, (ముఖ్యంగా హెచ్పీవీ టైప్ 16,18) ప్రముఖ క్యాన్సర్లలో ఒకటిగా ఉందన్నారు.ఈ వ్యాక్సిన్ హెచ్ పి వి టైప్ 16,18తో పాటు టైప్ 6,11 రకాల నుంచి కూడా రక్షణ కల్పిస్తుందని డాక్టర్ విజయ్ కుమార్ తెలిపారు.



# గ్యాస్ సిలిండర్ల గురించి ప్రజలు అధైర్య పడొద్దు

### తొర్రూరు తాసిల్దార్ గడీల శ్రీనివాస్ - పట్టణ కేంద్రంలోని

### భారత్ గ్యాస్ గోదాం ను తహసిల్దార్ ఆకస్మిక తనిఖీ

**తొర్రూరు ఏప్రిల్ 10 (నేషనలిస్ట్ వాయిస్ )**

తొర్రూరు ప్రాంత పరిధిలోని ప్రజలు గ్యాస్ సిలిండర్ల గురించి అధైర్య పడద్దని గ్యాస్ గోదాంలో అందరికీ సరిపడా స్టాకు ఉందని తొర్రూరు తహసిల్దార్ గడీల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని దుబ్బ తండాలో ఉన్న భారత్ గ్యాస్ గోదామును తహసిల్దార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్యాస్ ఏజెన్సీ వారితో ఉన్న స్టాకు వివరాలు పంపిణీ చేసే ట్రాలీ ఆటోల వివరాలుఅడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూరు ప్రాంత ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని అందరికీ సరిపడా గ్యాస్ సిలిండర్లు స్టాకు ఉన్నాయని తెలిపారు. గ్యాస్ కోసం లబ్ధిదారుడు బుక్ చేసుకున్న పది రోజులలో కచ్చితంగా గ్యాస్ ఏజెన్సీ వారు ఇంటికి తీసుకువచ్చి ఇస్తారని అన్నారు. గ్యాస్ సిలిండర్ దొరకదేమో అనే అపోహలకు పోయి ముందస్తుగా గ్యాస్ కార్యాలయానికి వెళ్లి ఏజెన్సీ వారిని మీరు ఇబ్బందులు పడొద్దని ప్రజలకు సూచించారు. గురువారం బుధవారం రెండు రోజులు ర్యాలీ ఆటోల ప్రాబ్లంతో కొంత పంపిణీ జాప్యం జరిగిన మాట వాస్తవమేనని ప్రస్తుతం ఇతర ఆటోలను డ్రైవర్లను మాట్లాడి గ్యాస్ సిలిండర్ల పంపిణీకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాప్యం లేకుండా బుక్ చేసుకున్న 8 రోజుల నుండి పది రోజుల వ్యవధిలో ఇంటి వరకు తీసుకొచ్చి పంపిణీ చేస్తారని అన్నారు. ఈ తనిఖీలలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిన్ని వెంకటేష్, జిపిఓ విజయ్ కుమార్, భారత్ గ్యాస్ కార్యాలయ సిస్టం ఆపరేటర్ సునీల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గణేశ్వరం అంగన్వాడిలో పోషణ్ పక్వాడ ఘన నిర్వహణ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 10**

గణేశ్వరం అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, తల్లులు, అంగన్వాడి సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేంద్ర సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ వారోత్సవాలను నిర్వహిస్తూ, పిల్లల ఆరోగ్యం మరియు అభివృద్ధిపై అవగాహన కల్పిస్తున్నారు.పిల్లలు పుట్టిన మొదటి ఆరేళ్లలో వారి మెదడు అభివృద్ధి అత్యంత కీలకమని, ఈ దశలో సరైన పోషకాహారం అవసరమని కార్యక్రమంలో వివరించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా పోషక విలువలతో కూడిన ఆహారం అందిస్తూ, పిల్లల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.ఈ సందర్భంగా తల్లులకు పలు సూచనలు చేశారు. పిల్లలకు పోషకాహారం అందించడం మాత్రమే కాకుండా, ఆటపాటల ద్వారా వారి మానసిక అభివృద్ధికి సహకరించాలని సూచించారు. అలాగే తల్లులు కూడా సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని అవగాహన కల్పించారు.ప్రధానోపాధ్యాయులు ఎస్.కే. రఫిక్ పాషా, ఎల్. గోపాల్ రావు, ఎన్. వెంకటేశ్వరావు, ఏ. విజయలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో అందించే ఆహారాన్ని పిల్లలకు అందించి, వారిని క్రమంగా కేంద్రాలకు పంపించాలని కోరారు. పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కౌశల్, రాధా, సోమిలి, ప్రియాంక, వంట ఏజెన్సీ సిబ్బంది నాగమణి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. భవిష్యత్తులో కూడా పిల్లల ఆరోగ్యం, అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.



# చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### సన్నబియ్యం పంపిణీ పరిశీలన

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్ నగర్ లో ఉన్న చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి.. ఆన్లైన్ లో లబ్దిదారుల వివరాల నమోదు .. సన్న బియ్యం పంపిణీని పరిశీలించారు. ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ చేయాలని ఇప్పటికే అన్ని చౌక ధరల దుకాణాలకు అందించింది. ఈ సందర్భంగా పలువురు రేషన్ కార్డుల లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఇప్పటిదాకా ఎందరు లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకువెళ్ళారు? పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రేషన్ డీలర్ ను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. పరిశీలనలో సిరిసిల్ల డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# రోడ్డు ప్రమాదాల నియంత్రణే ప్రథమ లక్ష్యం

### రోల్ మోడల్ గా కరీంనగర్ నిలుస్తుంది..

### అరైవ్ అలైవ్ కార్యక్రమం విజయవంతానికి ప్రత్యేక కృషి..

### ప్రతి ఒక్కరు సహకరించాలి..

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**






కరీంనగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణే ప్రథమ లక్ష్యంగా వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రత్యేక కృషి చేస్తున్నామని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో కరీంనగర్ జిల్లా రోల్ మోడల్ గా నిలుస్తుందని తెలిపారు.శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రోడ్డు భద్రత కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఆర్ అండ్ బి, ఆర్టీసీ, వైద్య ఆరోగ్యశాఖతో పాటు పలు శాఖల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలపై పవర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ర్యాష్ డ్రైవింగ్.. మద్యం తాగి వాహనాలు నడపడం ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం మానవ తప్పిదాల వల్లే అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని సిపి పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 13 వ తేదీ నుంచి అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని చేపడుతున్నదని పేర్కొన్నారు. ఇందులో ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించడమే లక్ష్యంగా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తామని ట్రాఫిక్ రూల్స్ పై గ్రామాల్లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి చైతన్యవంతులను చేస్తామని తెలిపారు. పక్క ప్రణాళికతో మండలాలు గ్రామాల వారికి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రజలందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో అత్యధికంగా మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ట్రాఫిక్ రూల్స్ వాహనదారులు పాటించాలని కోరారు. విధిగా హెల్మెట్ సీటు బెల్టు తోపాటు ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్న ప్రాంతాల్లో పోలీసు ఆర్ అండ్ బి ఇతర శాఖల అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు అరైవు అలైవు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రత్యేక కృషి చేయాలన్నారు. గ్రామాలు మండలాల వారిగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ప్రజలందరికీ రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సామాజికంగా బాధ్యత మరింత పెరిగేలా పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తామన్నారు.

**పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**

మాట్లాడుతూ వాహనదారులు ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. వాహనదారులు హెల్మెట్ సీటు బెల్టు ధరించాలని మద్యం తాగి వాహనాలు నడపవద్దని పేర్కొన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.మొదటిరోజు (13వతేది సోమవారం) ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు ప్రమాదాల నియంత్రణపై అవగాహన కల్పించాలన్నారు 14వ తేదీన బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహాల వద్ద వాహనదారులు, విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా సామూహిక ప్రమాణ స్వీకార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. 15వ తేదీన ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి, అక్కడ తక్షణమే హెచ్చరిక బోర్డులు, జీబ్రా క్రాసింగ్స్ రోడ్ మార్కింగ్స్‌ను పునరుద్ధరించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. 16వ తేదీన పాఠశాలల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు, చిన్నతనం నుంచే ట్రాఫిక్ క్రమశిక్షణ అలవడేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు . ఆటో, బస్సు, లారీ డ్రైవర్లకు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించి, హెల్మెట్.. సీట్‌బెల్ట్ ప్రాముఖ్యతను వివరించాలన్నారు. 17వ తేదీన ప్రమాదం జరిగిన మొదటి గంట (గోల్డెన్ అవర్) లో బాధితులకు అందించాల్సిన ప్రాథమిక చికిత్స, సహాయంపై ప్రజలకు వివరించాలని తెలిపారు. అదేవిధంగా 17వ తేదీన కరీంనగర్ పోలీస్ పోలీసు పేరేడ్ గ్రౌండ్లో పెద్ద ఎత్తున కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. 18వ తేదీన వారంలో ఒక రోజు ట్రాఫిక్ ఉల్లంఘనపై జరిమానాలు విధించకుండా, కేవలం కౌన్సెలింగ్ ద్వారా వాహనదారుల్లో మార్పు తీసుకురావడం జరుగుతుందని సిపి తెలిపారు. రహదారి భద్రత అనేది కేవలం పోలీస్ బాధ్యత మాత్రమే కాదని ప్రతి పౌరుడి ప్రధాన బాధ్యత అని సిపి పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ వెంకటరమణ, డిఎంహెచ్వో వెంకటరమణ, డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, ట్రాఫిక్ ఏసిపి యాదగిరి స్వామి, ఆర్టీసీ ఆర్ అండ్ బి విద్యాశాఖ తో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వనజీవి రామయ్య చిత్ర ప్రదర్శన మరియు చిత్ర బృందానికి ఫారెస్ట్ వారి ఆధ్వర్యంలో ఘన సన్మానం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 10**

ఉదయం 10 గంటలకు శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రం, ఖమ్మంలో నిర్వహించిన లఘుచిత్ర ప్రదర్శన మరియు సన్మాన సత్కారాలు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి (శాలివాహన) కులాల ఐక్యవేదిక, ఖమ్మం జిల్లా తరపున డాక్టర్ దరిపల్లి కిరణ్ మరియు సంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ మరియు చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ కూరపాటి ప్రదీప్, అన్నం శ్రీనివాసరావు, బహుజన సంఘాల ఐక్యవేదిక ఖమ్మం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, కుక్కల సంరక్షరాలు మేకల పద్మ, తెలంగాణ జన సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, బహుజన నాయకులు మల్లెల రామనాథశీ, బిసి రాజ్యాధికార పార్టీ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మల్లెల వీరనారాయణ, మణుగూరు ఉపేందర్ పాల్గొని వనజీవి రామయ్య ఆదర్శాలను ముందుకు తీసుకెళ్దామని ప్రేక్షక పాత్ర వహించిన విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగల రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి దునుకు వేలాద్రి, కుమ్మరి (శాలివాహన) కులాల ఐక్యవేదిక, ఖమ్మం జిల్లా తరపున శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ దరిపల్లి కిరణ్, శ్రీ శ్రీ శ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ జిల్లా అధ్యక్షులు తిగుళ్ళ వెంకటరమణ, తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కుదురుపాక నరసయ్య, కే ఎస్ పీ గ్రూప్ యువసేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుమ్మడిదల వెంకట్ నారాయణ, మహిళా అధ్యక్షురాలు కొలిచలం గీత, మొల్లమాంబ కుమ్మరి సంఘం గౌరవ సలహాదారులు సిలివేరు జనార్ధన్, కుమ్మరి శాలివాహన ఐక్యవేదిక నాయకులు గుమ్మడిదల సుబ్బారావు, కొల్లూరి పరశురామ, శనగారపు సత్యనారాయణ, విలాసగరపు భద్రయ్య, కొలిపాక నాగమణి, ఓరుగంటి శేషగిరి, మొగిలిచర్ల వెంకటేష్, కొలిచలం చిరంజీవి, చందు, రాచర్ల రాజు, మల్లెల లక్ష్మీపతి, గుమిడెల్లి సైదారావు, సర్వయ్య, పొరళ్ళ కృష్ణ అశోక్, గోపయ్య జక్కేపల్లి, దరిపల్లి ఇంజనీరింగ్ కళాశాల కిరణ్, వాణి ఐటిఐ స్వాతి, నలంద స్కూల్ మరియు వివిధ స్కూల్ విద్యాసంస్థల ప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. కుమ్మరి (శాలివాహన) సంఘాల ఐక్యవేదిక ఖమ్మం జిల్లా





# గుర్తురు గ్రామంలో 35 ట్రాక్టర్ల ఇసుక బహిరంగ వేలం

### ఈనెల 15న గుర్తూరు లో తాసిల్దార్ జి శ్రీనివాసరావు

**తొర్రూర్ ఏప్రిల్ 10 (నేషనలిస్ట్ వాయిస్)**



ఈనెల ఆరవ తేదీన తొర్రూర్ మండలం గుర్తురు గ్రామ శివారులో సుమారు 35 ట్రాక్టర్ల ఇసుక అక్రమ డంపు ఉన్నందున తహసిల్దార్ జి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సీజ్ చేయడం జరిగింది. అట్టి ఇసుకను ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం గా తేదీ ఈ నెల 15 2026 న ఉదయం 11 గంటల 30 నిమిషాలకు తహశీల్దార్ కార్యాలయంలో జి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో తొర్రూరులో బహిరంగవేళము వేయబడును. ఇట్టి వేలం పాట యందు ఆసక్తి గలవారు (తొర్రూరు మండల ప్రజలు) సకాలంలో హాజరు కావాలని కోరనైనది.

# తిరుపతి భక్తులకు గుడ్ న్యూస్ టీఎస్ఆర్టీసీ బస్సుల్లో భారీ ఛార్జీల రాయితీలు!

**ఖమ్మం బ్యూరో, నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 10:**

తెలంగాణా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిసర ప్రాంతాల నుంచి తిరుపతి పుణ్యక్షేత్రానికి వెళ్లే భక్తులకు పెద్ద ఊరట కలిగించే నిర్ణయం తీసుకుంది. వేసవి సెలవుల సమయంలో పెరిగే భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని, సత్తుపల్లి, భద్రాచలం, మణుగూరు డిపోల నుంచి నడిచే సూపర్ లగ్జరీ బస్సుల ఛార్జీలలో గణనీయమైన రాయితీలు అమలు చేస్తున్నట్లు రీజనల్ మేనేజర్ ఎ సరిరాం తెలిపారు.భక్తులపై ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ముఖ్యంగా ప్రధాన స్టేజీల మధ్య ప్రయాణించే వారికి ఈ రాయితీలు మరింత ప్రయోజనకరంగా ఉండనున్నాయి. తక్కువ ఖర్చుతో, సురక్షితంగా, సౌకర్యవంతంగా తిరుపతి యాత్ర చేసుకునే అవకాశం కల్పించడం టీఎస్ఆర్టీసీ లక్ష్యమని తెలిపారు.& ప్రధాన మార్గాల్లో రాయితీలు (శాతాల్లో)తిరుపతి తిరువూర్ణ 16 శాతం రాయితీరూ 1020ణ రూ 890 (రూ 130 తగ్గింపు)విజయవాడ తిరుపత్ణి 18 శాతం రాయితీరూ 860ణ రూ 740 (రూ 120 తగ్గింపు)గుంటూరు తిరుపత్ణి 18 శాతం రాయితీరూ 780ణ రూ 670 (రూ 110 తగ్గింపు)చిలకలూరిపేట తిరుపత్ణి 19 శాతం రాయితీరూ 710ణ రూ 610 (రూ 100 తగ్గింపు)ఒంగోలు తిరుపత్ణి 22 శాతం రాయితీరూ 510ణ రూ 480 (రూ 30 తగ్గింపు)నెల్లూరు తిరుపత్ణి 24 శాతం రాయితీరూ 280ణ రూ 260 (రూ 20 తగ్గింపు)నాయుడుపేట తిరుపత్ణి 33 శాతం రాయితీరూ 150ణ రూ 120 (రూ 30 తగ్గింపు)శ్రీకాళహస్తి తిరుపత్ణి 40 శాతం రాయితీ రూ 110ణ రూ 90 (రూ 20 తగ్గింపు)ఈ రాయితీలు పరిమిత కాలానికి మాత్రమే అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. అందువల్ల భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ముందుగానే తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని సూచించారు. టీఎస్ఆర్టీసీ అందిస్తున్న ఈ ప్రత్యేక రాయితీలతో, భక్తులకు తక్కువ ఖర్చుతో సురక్షిత, నమ్మకమైన ప్రయాణం అందుబాటులోకి రానుంది. వేసవి సీజన్‌లో కుటుంబాలతో కలిసి తిరుపతి యాత్రకు వెళ్లే వారికి ఇది గొప్ప అవకాశంగా మారింది.

# యోగా రోజూ సాధన చేయాలి

**యోగాసనాలు, ధ్యానంతో ఎన్నో ఉపయోగాలు**

**జీవితంలో భాగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్య ఉత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో యోగాపై అవగాహన కార్యక్రమం**

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10**

రోజూ యోగా సాధన చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆయుష్ విభాగం ఇతర శాఖల సంయుక్త భాగస్వామ్యంతో యోగాపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం యోగా గురువు యోగాసనాలు వేయించి, ధ్యానం చేయించారు ధ్యానం, యోగాసనాలతో కలిగే లాభాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12 వ తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రోగ నిర్ధారణ పరీక్షలు, వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపడుతున్నామని వెల్లడించారు. మన దేశంలో పతంజలి యోగాను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ రోజూ అరగంట నుంచి గంట సమయం పాటు వ్యాయామం, యోగా సాధన చేయాలని పిలుపునిచ్చారు. దీంతో శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని వివరించారు. దీంతో రోజు వారి పనితీరు, వృత్తి నిర్వహణకు ఉపయోగపడుతుందని తెలిపారు. యోగా జీవితంలో భాగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నో శారీరక రుగ్మతలు యోగాసనాలు, ధ్యానం సాధనతో దూరమవు తాయని చెప్పారు. యోగా అంటే జీవన విధానమని పేర్కొన్నారు.యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం ఇతర అన్ని వివరాలతో ఆన్లైన్లో కూడా ఎన్నో వీడియోలు, గురువుల ద్వారా నేర్చుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్ కేంద్రాల్లో వీటిపై అవగాహన, శిక్షణ అందిస్తారని వెల్లడించారు. వైద్యులు చికిత్స, మందులతో పాటుగా యోగాసనాలు, ధ్యానం, ప్రాణాయామంతో ఎన్నో ఉపయోగాలు అని ఉన్నాయని చెబుతున్నారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఆయుష్ ఆధ్వర్యంలో జిల్లా



కలెక్టర్ గరిమ అగ్రవాల్, ముఖ్య అతిథులను సన్మానించారు.కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, డీవైఎస్ఓ రాందాస్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తుల అరెస్ట్,డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలింపు

**వివరాలు వెల్లడించిన డిఎస్పీ నాగేంద్రచారి**

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10**

ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ...సిరిసిల్ల పట్టణం సుభాష్ నగర్ కి చెందిన వీ.సద్దాం ఖస్త్రవ 32,పాత బస్టాండ్ కి చెందిన ఎంబేరి ఆకాష్ 26 ఖస్త్రవ,రాజీవ్ నగర్ చెందిన మరో బాలుడు ముగ్గురు కలసి గంజాయి కి తాగడానికి అలవాటు పడి మహారాష్ట్రలోని నాందేడ్ ప్రాంతానికి చెందిన గుర్తుతెలియని వ్యక్తుల నుండి గంజాయిని తీసుకువచ్చి సిరిసిల్ల పట్టణ పరిధిలోని ఖ-కన్వెన్షన్ హాల్ సమీపంలోని ఖాళీ ప్రదేశంలో సేవిస్తున్నట్లు వచ్చిన సమాచారం సాయంత్రం సమయంలో తనిఖీలు నిర్వహించగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారికి గంజాయి కిట్ల సహాయంతో పరీక్షలు నిర్వహించగా గంజాయి సేవించినట్లు నిర్ధారణ కాగా వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చగా తాము గంజాయి అలవాటు నుండి బయటపడాలని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, చికిత్స పొందేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుపగా చీణూా యాక్ట్ ప్రకారం గౌరవనీయ న్యాయస్థానం అనుమతితో వారిని సిరిసిల్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న డీ-అడిక్షన్ సెంటర్‌కు పంపడం జరిగిందని డిఎస్పీ తెలిపారు. గంజాయి సంబంధిత సమాచారం లేదా గంజాయి అలవాటుకు బానిసై మానలేని స్థితిలో ఉన్న వ్యక్తుల వివరాలు తెలిసిన పక్షంలో సమీప పోలీసులకు సమాచారం అందించండి.అట్టి వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించి, అవసరమైతే డీ-అడిక్షన్ సెంటర్‌కు పంపించి పునరావాసం కల్పించడం జరుగుతుందన్నారు. డిఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్.ఐ శ్రీకాంత్ సిబ్బంది ఉన్నారు.




# హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

**- ఎలాంటి తప్పులుజరగకుండా చేపట్టాలి.. - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**






**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

జనాభా గణనలో భాగంగా చేపట్టనున్న హౌస్ లిస్టింగ్, విలేజ్ మ్యాప్స్ ఫైనలైజేషన్ ప్రక్రియ అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జనాభా గణనలో భాగంగా చేపట్టనున్న హౌస్ లిస్టింగ్ ప్రక్రియపై ఆర్డివోలు తహసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హౌస్ లిస్టింగ్ విలేజ్ మ్యాప్స్ ఫైనలైజేషన్ ప్రక్రియను పక్కాగా నిర్వహించాలన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం అధికారులు ప్రక్రియ నిర్వహించాలని ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు. 150 నుంచి 200 ఇండ్ల వరకు ఒక ఎన్యూమరేటర్ ను నియమించాలని 800 ఇండ్లకు ఒక బ్లాక్ గా విభజించాలన్నారు. ఈ ప్రక్రియపై పూర్తిస్థాయిలో ఎన్యూమరేటర్లకు సూపర్వైజర్లకు తగిన శిక్షణ అందించాలన్నారు. పూర్తిస్థాయిలో వారిని సంసిద్ధులను చేయాలని సూచించారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియ మే 11 నుంచి ఏప్రిల్ 9వ తేదీ వరకు సాగుతుందన్నారు.. ఆర్డీవోలు తహసిల్దార్లు ప్రత్యేక దృష్టితో ఈ ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం ఈ ప్రక్రియ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సెన్సెస్ డిపార్ట్మెంట్ జాయింట్ డైరెక్టర్ సుబ్బరాజు అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ ఆర్డీవోలు కే మహేశ్వర్ రమేష్ బాబు ఇన్చార్జి సిపిఓ రామ్ దత్తారెడ్డి డిపిఓ జగదీశ్వర్ తో పాటు తహసిల్దార్లు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# భార్య, ఇద్దరు పిల్లల మృతికి కారణమైన నిందుతుడు అరెస్ట్

**14 ఏళ్లుగా పరారీలో ఉన్న నిందితుడి రిమాండ్**

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10**

ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లి గ్రామానికి చెందిన బోయిని ఆంజనేయులు (27), తండ్రి బాల నరసయ్య, 2007 సంవత్సరంలో భాగ్యలక్ష్మిని వివాహం చేసుకున్నాడు.వీరికి ఇద్దరు కుమార్తెలు శ్రీనిధి (5 సంవత్సరాలు), నైపున్య (2 సంవత్సరాలు) ఉన్నారు.2012 సంవత్సరంలో భాగ్యలక్ష్మి మూడవసారి గర్భవతిగా ఉన్న సమయంలో,మళ్లీ అమ్మాయి పుడుతుందని అనుమానంతో భర్త ఆంజనేయులు,అలాగే అత్తమామలు ఆమెను మానసికంగా,శారీరకంగా వేధించాగా,అట్టి వేధింపులను భరించలేక భాగ్యలక్ష్మి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకుంది.ఈఘటనపై 2012లో ఆంజనేయులుపై కేసు నమోదు చేయబడింది. అప్పటి నుండి ఆంజనేయులు పరారీలో ఉండగా దీంతో న్యాయస్థానం అతనిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీచేయగా జిల్లా టాస్క్ఫోర్స్, ముస్తాబాద్ పోలీసులు ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసి సాంకేతికత ఆధారంగా హైదరాబాద్ లో అదుపులోకి తీసుకొని నిందితుడిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసులకు ఎల్లవ్వ కృతజ్ఞతలు భాగ్యలక్ష్మి తల్లి ఎల్లవ్వ తన కూతురు మరియు మనవరాళ్లను హత్య చేసిన అంజనేయులు ను పట్టుకోవడంలో 14 సంవత్సరాల నుండి న్యాయం కోసం తిరుగుతున్నానని జిల్లా ఎస్పీ గారికి ఈ నెల 6 వతేదీన పిర్యాదు చేయగా వెంటనే స్పందించిన ఎస్పీ గారు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి కేవలం మూడు రోజుల్లోనే నిందితుడు అంజనేయులను అరెస్ట్ చేయడం పట్ల బాధిత కుటుంబానికి న్యాయం జరిగే దిశగా వేగంగా ముందడుగు పడింది.ఈసందర్భంగా ఎల్లవ్వ జిల్లా పోలీసుల తక్షణ స్పందనకు,నిందితుడిని త్వరగా పట్టుకోవడానికి కృషి చేసిన ప్రత్యేక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్, ముస్తాబాద్ ఎస్.ఐ గణేష్, టాస్క్ఫోర్స్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.




# ప్రజాపక్షపాతి రజబ్ అలీ ఆశయాలను కొనసాగిద్దాం

**భూపోరాటాల ద్వారా పేదలపాలిట పెన్నిధిగా**

**నిలిచిన నేత**

**నిరాడంబరత, నిజాయితీకి నిలువుటద్దం రజబ్ అలీ**

**ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా సామాన్య జీవితం గడిపిన ఆలి**

**అసెంబ్లీలో అణగారిన వర్గాల గొంతుకగా రజబ్ అలీ గర్జన**

**రజబ్ అలీ స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తాం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎస్ కె సాబీర్ పాషా**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 10.**



కొత్తగూడెం ప్రజాపక్షపాతి, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, అమరజీవి మహమ్మద్ రజబ్ అలీ ఆశయాలను నిరంతరం కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సుజాతనగర్ మాజీ శాసనసభ సభ్యులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు మహమ్మద్ రజబ్ అలీ 30వ వర్ధంతి శుక్రవారం జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రజబ్ అలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. రజబ్ అలీ ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా సామాన్య జీవితాన్ని గడిపిన గొప్ప నేత అని కొనియాడారు. సాయుధ పోరాట కాలంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి, వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అసెంబ్లీలో అణగారిన వర్గాల గొంతుకగా నిలిచి, పేదవర్గాలు, బహుజనుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేశారని గుర్తుచేశారు. నేటి రాజకీయాల్లో విలువలు పడిపోతున్న తరుణంలో రజబ్ అలీ పాటించిన నైతికత, నిజాయితీ నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు చేయడమే ఆయనకు అర్పించే నివాళి అని పిలుపునిచ్చారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కె రత్నకుమారి, నాయకులు షాహీన్, అఫ్సర్,

# ప్రమాదం జరిపి ఒకరి మృతికి కారకుడైన వ్యక్తికి జైలు శిక్ష

**కరీంనగర్ లీగల్ నేషనలిస్ట్ వాయిస్**

తాగిన మత్తులో అతివేగంగా అజాగ్రత్తగా కారు నడిపి ఎదురుగా వస్తున్న ఆటోను గుద్దగా ఆ ప్రమాదంలో ఒకరి మృతి కి కారకుడైన నిందితుడు వద్నాల నవీన్ కుమార్ (33) కు ఆరు సంవత్సరాల జైలు శిక్ష,6500 రూపాయలు జరిమానా విధిస్తూ శుక్రవారం జిల్లా జడ్జి ఎస్ శివకుమార్ తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం చొప్పదండికి చెందిన వడ్లూరి లక్ష్మి( 41) కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో ఆయాగా పనిచేస్తున్నది. ఆమె ప్రతిరోజు ఉదయం వచ్చి సాయంత్రం ఇంటికి వెళుతుంది. 2021 ఫిబ్రవరి 18న రాత్రి పని ముగించుకొని చొప్పదండికి ఆటోలో వెళుతుండగా దారి మధ్యలో చీకట్ల లచ్చయ్య కట్టే మిషన్ వద్దకు చేరేసరికి ఎదురుగా కారును అతివేగంగా అజాగ్రత్తగా తాగిన మత్తులో నవీన్ నడుపుతూ ఆటోను గుద్దడంతో ఆటోలో ఉన్న లక్ష్మి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే ఆమెను కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ చనిపోయింది. ఈ సంఘటనపై చొప్పదండి పోలీసులు కేసు నమోదు చేయగా సిఐ నాగేశ్వరరావు దర్యాప్తు జరిపారు. ఈ కేసులో సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్యాల ప్రతాప్ కోర్టులో ప్రవేశపెట్టి విచారించారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన జడ్జి నిందితునికి జైలు శిక్ష జరిమానా విధించారు.

# డిఎల్పీఓ సందర్శన పెగడపల్లిలో సన్మానం

**పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్ 10 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించేందుకు వచ్చిన డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ (డిఎల్పీఓ)ను స్థానిక ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, సర్పంచ్ ఆరెల్లి రమేష్, ఉప సర్పంచ్ పత్తి శ్రీనివాస్ రెడ్డి కలిసి డిఎల్పీఓను స్వాగతించి గ్రామ అభివృద్ధి అంశాలపై చర్చించారు. గ్రామంలో కొనసాగుతున్న పంచాయతీ పనులు, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. డిఎల్పీఓ గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి, అభివృద్ధి పనుల పురోగతిని తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు గ్రామస్థులకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓదెల దేవాలయ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్, పింగిలి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# కినక కుటుంబ వివాహ వేడుకలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 10 ఏప్రిల్ (నేషనలిస్ట్ వాయిస్ )**

ఆసిఫాబాద్ మండలం గుడిగుడి గ్రామంలో కినక సోంబాయి- భుజంగరావు దంపతుల కుమారుడు జగన్నాథరావు లలితల వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన సుగుణక్క, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో, ఆనందంతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# జన్నారం తహసిల్దార్ గా బక్కయ్య బాధ్యతల స్వీకరణ

**జన్నారం 10 ఏప్రిల్ (నేషనలిస్ట్ వాయిస్ )**

జన్నారం మండల నూతన తహసిల్దార్ గా శుక్రవారం బక్కయ్య బాధ్యతలు స్వీకరించారు. అక్కయ్య ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ టి మండల తహసిల్దార్ గా విధులు నిర్వహించారు. అక్కడి నుండి బక్కయ్య కు జన్నారం తహసిల్దార్ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు రావడంతో శుక్రవారం ఎన్నారం ఇన్చార్జి తహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న రామ్మోహన్ నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది నూతన తహసిల్దార్ కు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన బక్కయ్య మాట్లాడుతూ తాను మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు అయినా పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.




# ఛాతి గడ్డలు నిశ్శబ్ద ప్రమాదం

## ముందస్తు గుర్తింపే ప్రాణ రక్షణ డాక్టర్ ఇనపనూరి

## దేవి శ్రీ వైద్య సలహాతో ప్రత్యేక కథనం

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 10**

స్త్రీల ఆరోగ్యాన్ని నిశ్శబ్దంగా ప్రభావితం చేస్తూ, గుర్తించకపోతే ప్రాణాలకు ముప్పు కలిగించే సమస్యల్లో ఛాతి భాగంలో వచ్చే గడ్డలు ఒకటి. ఇది ఒక్కసారిగా ఉద్భవించేది కాదు. శరీరం ముందుగానే సంకేతాలు ఇస్తుంది. ఆ సంకేతాలను గమనించి సమయానికి చర్యలు తీసుకుంటే ప్రాణాలను కాపాడుకోవచ్చు. శరీరంలోని కణాలు నియంత్రణ కోల్పోయి అసాధారణంగా పెరగడం వల్ల గడ్డలు ఏర్పడతాయి. ప్రారంభంలో చిన్నగా ఉండే ఈ గడ్డలు, నిర్లక్ష్యం చేస్తే క్రమంగా ఇతర అవయవాలకు వ్యాపించే ప్రమాదం ఉంది. కొన్ని సందర్భాల్లో ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలు లేకపోయినా వ్యాధి ఉండే అవకాశం ఉంది. ఛాతి భాగంలో గడ్డ కనిపించడం, ఆకారం లేదా పరిమాణంలో మార్పులు రావడం, చర్మం గట్టిపడటం, ముడతలు పడటం, రంగు మారడం, రక్తం లేదా అసాధారణ ద్రవం రావడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య పరీక్ష చేయించుకోవాలి. స్తనపు మొన లోపలికి మడుచుకోవడం, ఆకారం మారడం, చర్మం పగుళ్లు రావడం వంటి మార్పులు కూడా ముఖ్య హెచ్చరికలు. పాలలాంటిది కాకుండా పసుపు, పచ్చ లేదా రక్తం వంటి ద్రవం రావడం ప్రమాద సూచన. రెండు ఛాతుల మధ్య ఆకారం లేదా పరిమాణంలో తేడా కనిపించినా నిర్లక్ష్యం చేయరాదు. కొన్ని సందర్భాల్లో చర్మం నిమ్మ తొక్కలా కనిపించడం, ఒక వైపు బరువుగా అనిపించడం, తగ్గని నొప్పి లేదా చేతి కింద గడ్డలు (లింఫ్ గ్రంథులు) ఏర్పడటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలసట, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం వంటి చిన్న మార్పులను కూడా గమనించాలి. ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే ఈ గడ్డలు చాలా సందర్భాల్లో నొప్పి లేకుండా ఉంటాయి. కాబట్టి నొప్పి లేకపోవడం సురక్షిత సూచన కాదు. ఛాతి భాగంలో కొత్తగా గడ్డ కనిపిస్తే, అది రెండు వారాల్లో తగ్గకపోతే వెంటనే పరీక్ష చేయించుకోవాలి. 2 నుండి 4 వారాల వరకు గమనించినా మార్పు లేకపోతే ఆలస్యం చేయరాదు. వేగంగా పెరిగే గడ్డలు ప్రత్యేక జాగ్రత్త అవసరం. అయితే నెమ్మదిగా పెరిగే గడ్డలను కూడా నిర్లక్ష్యం చేయకూడదు. కొన్నిసార్లు గడ్డలు ఇన్‌ఫెక్షన్ కారణంగా కూడా రావచ్చు. అయితే అవి కూడా పరీక్షల ద్వారా మాత్రమే నిర్ధారణ అవుతాయి. గడ్డతో పాటు జ్వరం, చర్మం ఎర్రబడటం లేదా తీవ్రమైన నొప్పి ఉంటే వెంటనే అత్యవసర వైద్య సేవలు పొందాలి. ఈ సమస్య కేవలం పెద్దవారికే కాదు యువతిలో కూడా కనిపించే అవకాశం ఉంది. ముఖ్యంగా 40 ఏళ్లు పైబడిన మహిళలు, కుటుంబ చరిత్ర ఉన్నవారు, హార్మోన్ మందులు వాడేవారు, చిన్న వయస్సులోనే నెలసరి ప్రారంభమైనవారు, ఆలస్యంగా నెలసరి ఆగినవారు ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలి. కుటుంబ చరిత్ర ఉన్నవారు ముందుగానే పరీక్షలు ప్రారంభించాలి. పురుషుల్లో కూడా ఈ సమస్య కనిపించవచ్చు. కొన్ని మహిళల్లో ఛాతి కణజాలం గట్టిగా ఉండటం వల్ల సాధారణ పరీక్షల్లో గడ్డలు గుర్తించడం కష్టం అవుతుంది. అలాంటి సందర్భాల్లో అదనపు పరీక్షలు అవసరం అవుతాయి. కొన్ని పరీక్షల్లో గడ్డలు ఉన్నా కనిపించకపోవచ్చు లేదా లేనప్పటికీ అనుమానం రావచ్చు. కాబట్టి వైద్యుల సూచన మేరకు పరీక్షలు చేయించుకోవాలి. జన్యు మార్పులు ఉన్నవారిలో ఈ వ్యాధి వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలం హార్మోన్ చికిత్సలు తీసుకోవడం, చిన్న వయస్సులో ఛాతి భాగానికి కిరణ చికిత్స పొందడం వంటి అంశాలు ప్రమాదాన్ని పెంచవచ్చు. తక్కువ మోతాదులో మద్యం తీసుకున్నా దీర్ఘకాలంలో ప్రభావం చూపే అవకాశం ఉంది. లక్షణాలు లేకపోయినా నిర్దిష్ట వయస్సు తర్వాత క్రమ పరీక్షలు అవసరం. ముఖ్యంగా 40 ఏళ్లు దాటిన వారు ప్రతి 1 నుండి 2 సంవత్సరాలకు ఒకసారి ఛాతి చిత్ర పరీక్ష చేయించుకోవాలి. నెలసరి పూర్తైన 5 నుండి 7 రోజుల తర్వాత స్వీయ పరీక్ష చేయడం అలవాటు చేసుకోవాలి. స్వీయ పరీక్షలో కొత్త గడ్డ, చర్మ మార్పులు, నొప్పి లేదా ఆకార మార్పులను గమనించాలి. గర్భధారణ లేదా పిల్లలకు పాలిచ్చే సమయంలో కూడా గడ్డలు ఉంటే నిర్లక్ష్యం చేయరాదు. నేటి వైద్య రంగంలో కొత్త సాంకేతిక పద్ధతులు ఈ వ్యాధిని ముందుగానే గుర్తించడంలో సహాయపడుతున్నాయి. చిత్ర పరీక్షలు, ధ్వని తరంగ పరీక్షలు, కణ నమూనా పరీక్షలు వంటి పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. చికిత్సలో భాగంగా శస్త్రచికిత్స, ఔషధ చికిత్స, కిరణ చికిత్సలను ఉపయోగిస్తారు. నిర్ధారణ అయిన తర్వాత చికిత్సను ఆలస్యం చేయరాదు. చికిత్స తర్వాత కూడా కొన్ని సంవత్సరాలు క్రమం తప్పని పరీక్షలు చేయించుకోవాలి. కొంతమందిలో మళ్లీ వచ్చే అవకాశం ఉండేందున పర్యవేక్షణ అవసరం. చికిత్స తర్వాత మానసిక ధైర్యం, కుటుంబ మద్దతు చాలా ముఖ్యమైనవి. చాలా మంది పూర్తిగా కోలుకుని సాధారణ జీవితం గడుపుతున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి ఈ వ్యాధి ప్రమాదాన్ని తగ్గించడంలో కీలకం. పచ్చి కూరగాయలు, సమతుల ఆహారం, వ్యాయామం, బరువు నియంత్రణ అవసరం. మద్యం, ధూమపానం నివారించాలి. పిల్లలకు పాలివ్వడం వల్ల ప్రమాదం తగ్గే అవకాశం ఉంది. మానసిక ఒత్తిడిని నియంత్రించాలి. పరీక్షల నివేదికలు, వైద్య వివరాలు భద్రంగా ఉంచుకోవడం భవిష్యత్ చికిత్సకు. ఉపయోగపడుతుంది. పనిబిజీ కారణంగా ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. ముఖ్యంగా ఉద్యోగినులు పరీక్షలను వాయిదా వేయరాదు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే అపోహలు, నకిలీ చికిత్సలను నమ్మకూడదు. భయంతో పరీక్షలు ఆలస్యం చేయడం ప్రమాదాన్ని పెంచుతుంది. సమాజంలో ఈ అంశంపై ఓపెన్ చర్చ అవసరం. కుటుంబ సభ్యులు మద్దతుగా



నిలిస్తే మహిళలు త్వరగా పరీక్షలు చేయించుకుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలను వినియోగించుకోవాలి. ప్రభుత్వ మరియు ఇతర సంస్థలు నిర్వహించే పరీక్షా కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడతాయి. ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో ఎక్కువగా కనిపించే వ్యాధుల్లో ఇది ఒకటి అయినప్పటికీ, ప్రారంభ దశలో గుర్తిస్తే చాలా మంది పూర్తిగా కోలుకుని సాధారణ జీవితం గడుపుతున్నారు. డాక్టర్ ఇనపనూరి దేవి శ్రీ సూచన ప్రకారం ఛాతి భాగంలో వచ్చే ప్రతి గడ్డ ప్రమాదకరమై ఉండాల్సిన అవసరం లేదు. కానీ ఏ మార్పునైనా నిర్లక్ష్యం చేయకూడదు. ముందస్తు గుర్తింపు, క్రమ పరీక్షలు, సరైన జీవనశైలి ఈ సమస్యను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ముందస్తు గుర్తింపు ప్రాణాలను కాపాడగల శక్తివంతమైన ఆయుధం. ఒక్కసారి పరీక్ష చేయించడం కాదు క్రమం తప్పకుండా పరీక్ష చేయడం అవసరం. ఆలస్యం చేస్తే చికిత్స క్లిష్టమవుతుంది, ఖర్చు పెరుగుతుంది. సమయానికి తీసుకున్న నిర్ణయం ఒక జీవితాన్ని మాత్రమే కాదు, ఒక కుటుంబాన్ని కూడా రక్షించగలదు.

### ముగింపు

"భయం కాదుడ అవగాహననే ప్రాణాలను కాపాడుతుంది." "ఒక్క పరీక్ష ఆలస్యండ ఒక కుటుంబం బాధ." "గడ్డ కనిపిస్తేడ ఆలస్యం కాదు పరీక్ష తప్పనిసరి.""ముందే తెలుసుకుంటేడ జీవితం గెలుస్తుంది." ఈ సమాచారం ప్రజల అవగాహన కోసం మాత్రమే. వ్యక్తిగత ఆరోగ్య సమస్యల కోసం వైద్య నిపుణులను సంప్రదించాలి.

# ఆదివాసి న్యాయ కళాశాల మరియు వెంకటాపురం చిరుతపల్లి 1 గిరిజన ఆశ్రమ ఉన్నంత పాఠశాల ను అప్ గ్రేట్ చేసి గురుకులం కళాశాలగా ఏర్పాటు చేయాలని

## పంచాయతీరాజ్ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు. కూ జి.ఎస్.పి వినతి పత్రం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 10.**

భద్రాచలం ఆదివాసీల సమ్మేలనాని కి విచ్చేసిన సందర్భంగా పంచాయతీరాజ్ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క కు జి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ రాష్ట్ర కార్యదర్శి పూనే శీ.సాయి. దొర వినతిపత్రం సమర్పించి వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం కేంద్రంగా ఆదివాసి విద్యార్థుల కోసం ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు అలాగే వెంకటాపురం మండల కేంద్రంలో ఉన్న చిరుతపల్లి 1 ఆశ్రమ గిరిజన ఉన్నంత పాఠశాలను అప్ గ్రేడ్ చేసి గురుకుల కళాశాల ఏర్పాటుచేయాలని ఈ సందర్భంగా సీతక్కను కోరారు ఇంటర్మీడియట్ లేకపోవడంతో ఆదివాసి బాలికలు 10వ తరగతి వరకే చదువుతున్నారని ఆ తర్వాత చదువుకు దూరం అవుతున్నారని వారు అన్నారు భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు ఇస్తే అధివాసి విద్యార్థులు ఆదివాసి చట్టాలపై భూమి చట్టాలపై అవగాహన ఉంటుందని అన్నారు



# ఘనంగా కాంగ్రెస్ నాయకులు రిటైర్డ్ ఏ. డి.ఇ వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు - శుభాకాంక్షలు తెలిపిన

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల దంపతులు

## పాత పాల్వంచలో కొత్వాల స్వగృహంలో వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 10.**

పాత పాల్వంచ కాంగ్రెస్ నాయకులు, రిటైర్డ్ ఏ. డి. ఇ వై వెంకటేశ్వరరావు (వై.వి) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాత పాల్వంచలోని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు స్వగృహంలో కాంగ్రెస్ నాయకులు వై.వి జన్మదిన వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో కొత్వాల తో పాటు ఆయన లిసతీమణి 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలా దేవి దంపతులు పాల్గొని వై. వి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువా పూల దండతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లిమార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలె జానకిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతివర్ధన్, వాసుమల్ల సుందర్ రావు, సయ్యద్ యాకుబ్, షేక్ ఖాజామియా, షేక్ కరీం, సందు ప్రభాకర్, కటుకూరి శేఖర్ బాబూ, బూసి శ్రీను, షేక్ భాషా, బండారు తేజ, యాటా నాని, బానోత్ రాము నాయక్, రామిశెట్టి బాబూ రావు, బండి నాగరాజు, రౌతు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





# చండూరు వాసి ఇడికోజు వెంకటాచారి వికారాబాద్ అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరణ

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఏప్రిల్ 10**


వికారాబాద్ జిల్లాకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా నియమితులైన ఇడికోజు వెంకటాచారి. శుక్రవారం తన పదవీ బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. జిల్లా పరిపాలనలో కీలక బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా అధికారులు,సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. ఇంతకుముందు హైదరాబాద్‌లో జిల్లా రెవెన్యూ అధికారి (డి ఆర్ వో)గా విధులు నిర్వహించిన వెంకటాచారి, పరిపాలనా సామర్థ్యం,పారదర్శకత,ప్రజా సేవ పట్ల నిబద్ధతతో విశేష గుర్తింపు పొందారు. నల్గొండ జిల్లా చండూరు పట్టణానికి చెందిన వెంకటాచారి, సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి ఎదిగి ప్రభుత్వ సేవలో ఉన్నత స్థాయిని చేరుకోవడం విశేషం. కమ్మరి పెదనారాయణ పెద్ద కుమారుడైన ఆయన, కష్టపడి చదివి, పట్టుదలతో ముందుకు సాగి, సమాజానికి ఆదర్శంగా నిలిచారు. సేవా దృక్పథంతో ప్రజలకు చేరువగా ఉండే పరిపాలనను అమలు చేయడం ఆయన ప్రత్యేకతగా గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వెంకటాచారి మాట్లాడుతూ,వికారాబాద్ జిల్లాలో రెవెన్యూ పరిపాలనను మరింత బలోపేతం చేయడం, ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేయడం,ప్రజలకు సమయానికి సేవలు అందించడం తన ముఖ్య లక్ష్యమని తెలిపారు. భూసంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని,ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా, అధికారుల సమన్వయంతో పని చేస్తూ, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంపై దృష్టి సారిస్తానని ఆయన వెల్లడించారు. ప్రజలకు చేరువగా ఉండే పరిపాలన,పారదర్శకత, బాధ్యతా యుత విధానాలు తన పనితీరులో ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ శాఖ సిబ్బంది,ఇతర విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు. అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, జిల్లాలో ఆయన సేవలు మరింత అభివృద్ధికి దోహదం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వెంకటాచారి నియామకం పట్ల నల్గొండ జిల్లా చండూరు ప్రాంత ప్రజలు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రాంతానికి చెందిన వ్యక్తి ఉన్నత పదవిని అధిరోహించడం గర్వకారణమని పేర్కొంటూ, ఆయన మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షి స్తున్నారు.



# ఘనంగా శ్రీ యజ్ఞ వరాహ స్వామి హిందూ సమ్మేళనం

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీ, గాయత్రి నగర్ బస్తి ల హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది. శ్రీ యజ్ఞ వరాహస్వామి హిందూ సమ్మేళనం పేరిట నిర్వహించిన ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులు, వక్తలుగా సి ఎ చోళ్ళేటిరమేష్( అధ్యక్షులు) ,అన్నదానం సుబ్రహ్మణ్యం ,శ్రీ శ్రీ శ్రీ ఆత్మరాం సురేష్ మహారాజ్ , డాక్టర్ నీలిమ జిల్లా సంఘ్ చాలాక్ నిరంజనచారి లు హాజరై మాట్లాడారు. సమాజంలో కులాల పేరుతో విభజన పెరుగుతున్న నేపథ్యంలో హిందువులు ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. దేశభక్తి, జాతీయభావం పెంపొందించుకోవాలని సూచించారు. విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో ఐక్యత అత్యంత అవసరమని , అదిశగా హిందువులంతా ఐక్యమత్యంతో ఉండాలన్నారు. హిందూ సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడమే లక్ష్యంగా హిందూ సమ్మేళనాన్ని నిర్వహించడంఅభినందనీయమన్నారు. ఈ సమ్మేళనంలో హౌసింగ్ బోర్డ్, గాయత్రి నగర్ ప్రజలు, విద్యార్ధి విద్యార్థులు 720 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ లో వీల్స్ మార్ట్ సంస్థ ఆధ్వర్యము లో బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించడం జరిగింది. వీల్స్ మార్ట్ సంస్థ డొనేషన్ క్యాంపు ఆర్గనైజర్ కిరణ్ మరియు వల్ల ఎంప్లాయిస్ 23 మంది బ్లడ్ డొనేషన్ చేసినారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పెండ్యాల కేశవ రెడ్డి, సెక్రటరీ ఊటుకూరి రాధ కృష్ణ రెడ్డి పాల్గొన్నారు. ఈరోజు బ్లడ్ డొనేషన్ చేసిన వారందరిని చైర్ మాన్ అభినదించినారు మరియు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు




# మృతురాల కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కౌన్సిలర్

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఏప్రిల్ 10**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన కల్లెట్ల మణెమ్మ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం మృతి చెందినది. ఈ వార్త తెలుసుకొని ఒకటవ వార్డు కౌన్సిలర్ తేలుకుంట్ల చంద్రశేఖర్ రాజకుమారి మృతురాలి కుటుంబాని పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొలుగూరి రాంగోపాల్, కల్లెట్ల మారయ్య, జాల యాదయ్య, మొగుదాల వెంకన్న, గంట పుల్లయ్య, గొల్లూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ప్రతిభా పాటవాలను వెలికి తీసేది పాఠశాలలు - ఉపాధ్యాయులే డివైఇవో

**తిరువూరు నేషనలిస్ట్ వాయిస్**

ఇటీవల విడుదలైన ఐ ఎన్ టి ఎస్ ఓ ఒలంపియాడ్ పరీక్షల ఫలితాలలో తిరువూరు శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారని, ఇది చాలా అభినందనీయమని తిరువూరు డివిజన్ డి వై ఈవో శ్యాంసుందర్ అన్నారు. ఈ పరీక్షా ఫలితాలలో ప్రతిభ కనపర్చి ఆరో తరగతి చదువుతున్న విద్యార్థిని నెల్లూరి శిరీష గ్రాండ్ ప్రైజ్ గా ల్యాప్టాప్ ను సాధించింది. ఐదవ తరగతి విద్యార్థి నెల్లూరి సతీష్ మొదటి బహుమతిగా లెనోవా ట్యాబును గెలుచు కున్నారు. ఇంతటి విశిష్ట ప్రతిభను కనబరచిన విద్యార్థులకు డి వై ఈ ఓ శ్యామసుందర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఈజిఎం మురళీకృష్ణ, ఆర్ ఐ నరేంద్ర, ప్రిన్సిపాల్ ఇబ్రహీం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు: కాసాల జనార్దన్

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఏప్రిల్ 10**

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ నల్గొండ జిల్లా చండూరు మండలం గుండ్రపల్లి గ్రామంలో పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసాల జనార్దన్ రెడ్డి,చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు,గ్రామ శాఖ అధ్యక్షుడు పాండురంగ రెడ్డి, 4వ వార్డు సభ్యులు తిరుమణి శ్రీనివాస్,1వ వార్డు సభ్యులు మహేశ్వరం ఆంజనేయులు,3వ వార్డు సభ్యులు ముచ్చపోతుల విఘ్నేశ్వరి,చరణ్,గ్రామ కాంగ్రెస్ నాయకులు వందనపు నరేందర్, భూతరాజు జంగయ్య, బుతరాజు నాగులు రేఖల శ్రీను,ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.




# త్యాగాలు మావి... భోగాలు మీకా

## తెలంగాణ ఉద్యమకారులు:కళ్లెం సురేందర్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఏప్రిల్ 10**

త్యాగాలు లేకుండా మీకు భోగాలు ఎక్కడివి అని మలిదశ తెలంగాణ ఉద్యమకారులు కళ్ళెం సురేందర్ రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం నల్గొండ జిల్లా చండూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ... త్యాగాలు మావి భోగాలు మీకా అని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం త్యాగాల పునాదుల మీద అధికారంలోకి వచ్చి త్యాగాలు చేసిన ఉద్యమకారులను మరిచి నందున ఆ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపిన సంగతి గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం రెండున్నర ఏండ్లు పూర్తి చేసుకున్న ఇప్పటివరకు ఉద్యమకారుల ఊసే లేదని ఆయన విమర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ ద్రోహులుగా వ్యవహరించిన వారు నేడు అధికారంలో భోగాలను అనుభవిస్తున్నారని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.



# 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా పోషణ పక్వాడ అంగన్‌వాడీ టీచర్లకు సెల్‌ఫోన్ల పంపిణీ

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**(నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ 10, పినపాక ప్రతినిధి.**


99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు సెల్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కార్యక్రమంలో పాల్గొని అంగన్‌వాడీ టీచర్లకు సెల్‌ఫోన్లను పంపిణీ చేశారు. డిజిటల్ సేవలను మెరుగుపరచడం, సమాచారాన్ని వేగంగా అందించడానికి ఈ సెల్‌ఫోన్లు ఎంతో ఉపయోగపడతాయని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న పోషణ కార్యక్రమాలు గ్రామస్థాయిలో ప్రజలకు నిజమైన లాభం అందిస్తున్నాయి. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండేలా ఈ పోషణ పక్వాడను ప్రజల ఉద్యమంగా మార్చుదాం అని పిలుపునిచ్చారు. పిల్లల పోషణ, ఆరోగ్య సేవల అమలులో అంగన్‌వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు దనసరి అనసూయ సీతక్కతో పాటు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ కూడా పాల్గొన్నారు. పోషణ పక్వాడను ప్రజల ఆరోగ్య ఉద్యమంగా తీసుకుని ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన విధానంతో పనిచేస్తోంది. దేశవ్యాప్తంగా పోషణ అభియాన్ ద్వారా 2026 ఏప్రిల్ 9 నుంచి 23 వరకు పోషణ పక్వాడ నిర్వహిస్తూ, తల్లిశిశు ఆరోగ్యం, పిల్లల మెదడు అభివృద్ధి, పోషకాహారంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతోంది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో ప్రతి తల్లి, ప్రతి బిడ్డ ఆరోగ్యం కాపాడటం ప్రభుత్వ బాధ్యత. పోషకాహారం ప్రతి ఇంటికి చేరేలా చర్యలు తీసుకుంటున్నాం. అంగన్‌వాడి కేంద్రాలను బలోపేతం చేసి, రక్తహీనత, పోషకాహార లోపం పూర్తిగా తగ్గించే దిశగా పనిచేస్తున్నాం అని తెలిపారు. ఆరోగ్యమైన తల్లి బలమైన బిడ్డ అభివృద్ధి చెందిన తెలంగాణ అనే లక్ష్యంతో ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడీ సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు.




# విలేకరి వేదన.. లోపల చిల్లులే జీవితం

**పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్ 10 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

బయటకు చూస్తే శుభ్రమైన తెల్ల దుస్తులు, చేతిలో మీడియా లోగో, సమాజంలో గౌరవం ఉన్న వ్యక్తిగా కనిపించే ఓ విలేకరి జీవితంలో లోపల మాత్రం అనేక చిల్లులు, బాధలు, ఆవేదనలు దాగి ఉన్నాయని ఒక సంఘటన స్పష్టం చేస్తోంది. మీడియాను నమ్ముకుని, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావాలని సంకల్పంతో ముందుకు వచ్చిన విలేకరి, కాలక్రమంలో ఎన్నో ఒత్తిడులు, ఇబ్బందులు ఎదుర్కొంటూ తన అసలు పరిస్థితిని మౌనంగా భరిస్తున్నాడు. మొదట్లో ఆశయాలతో ప్రారంభమైన ప్రయాణం, చివరికి ఆర్థిక సమస్యలు, వ్యక్తిగత కష్టాలు, గుర్తింపు లోపం వంటి కారణాలతో క్రమంగా కుంగిపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. అధికారులను ప్రశ్నిస్తూ, రాజకీయ నాయకులను నిలదీస్తూ సమాజానికి అద్దం పట్టే బాధ్యత తీసుకున్న విలేకరి, తన వ్యక్తిగత జీవితంలో మాత్రం అండదండలు లేక ఒంటరిగా పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. బయటకు నవ్వులు చిందిస్తూ కనిపించినా, లోపల మాత్రం అనేక బాధలు, చెప్పలేని కష్టాలు అతని జీవితాన్ని కుదేలు చేస్తున్నాయి. సమాజం కోసం పనిచేసే విలేకరుల సంక్షేమం గురించి పట్టించుకునే వారు చాలా అరుదుగా కనిపిస్తున్నారనే భావన వ్యక్తమవుతోంది. వృత్తిపరమైన గౌరవం ఉన్నప్పటికీ, ఆర్థిక భద్రత లేకపోవడం, నిరంతర ఒత్తిడులు, భవిష్యత్తుపై అనిశ్చితి వంటి సమస్యలు విలేకరుల జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ పరిస్థితులపై సంబంధిత వర్గాలు దృష్టి సారించి, విలేకరుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. లేదంటే సమాజానికి మార్గదర్శకులుగా నిలవాల్సిన విలేకరుల జీవితం మరింత సంక్షోభంలో పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.



# వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే బొజ్జు పటేల్ దంపతులు

**జన్నారం10ఏప్రిల్ (నేషనలిస్ట్ వాయిస్ )**

ఇంద్రవెల్లి మండల పరిధిలోని పిప్రిల్లో ఇప్పుడు మేత వారి వివాహ మహోత్సవ కార్యక్రమానికి. అలాగేఇంద్రవెల్లి ఏఎంసి డైరెక్టర్ కూతురు వివాహానికి ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.





# రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకరణ

**ఎల్బీనగర్ ఎప్రిల్ 10 నేషనలిస్ట్ వాయిస్**



రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు శుక్రవారం అత్యంత ఘనంగా బాధ్యతలు చేపట్టారు. కోర్టు ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 2024-25 సంవత్సరపు మాజీ కార్యవర్గ సభ్యులు, నూతనంగా ఎన్నికైన సభ్యులకు సాదరంగా స్వాగతం పలికి, వారిని ఘనంగా సత్కరించి బాధ్యతలను అప్పగించారు. ఉత్సాహంగా సాగిన బాధ్యతల స్వీకరణప్రెసిడెంట్ గా గోలి విప్లవ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా బొడ్డు రమేష్ కుమార్, జనరల్ సెక్రెటరీగా రవి కుమార్ వడియారపు చార్జ్ తీసుకున్నారు. వీరితో పాటు జాయింట్ సెక్రెటరీ పులిమామిడి మల్లేశం, ట్రెజరర్ మాధవి, లైబ్రరీ సెక్రెటరీ పి.ఆర్.వి. ప్రసాద్, లేడీ రిప్రజెంటేటివ్ అర్చన, స్పోర్ట్స్ సెక్రటరీ భీమారావు బాపు, కల్చరల్ సెక్రటరీ సుధా పాల కుర్లా తమ తమ విభాగాల బాధ్యతలను స్వీకరించారు. కార్యవర్గ సభ్యులుగా నరేష్, నగేష్, విజయ్ కుమార్, సత్యనారాయణ, శ్రీవాణి, శ్రీలత, స్రవంతి ప్రమాణ స్వీకారం చేశారు.

### న్యాయవాదుల శ్రేయస్సే లక్ష్యం

ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గోలి విప్లవ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి రవి కుమార్ వడియారపు మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న ప్రతి ఒక్క న్యాయవాది శ్రేయస్సు కోసం తమ కమిటీ అంకితభావంతో పనిచేస్తుందని హామీ ఇచ్చారు. న్యాయవాదులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు. గతంలో ఉన్న లోపాలను సరిదిద్ది, బార్ అసోసియేషన్‌ను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన సంఘంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.

### సంక్షేమం మరియు మౌలిక వసతులు

న్యాయవాదుల రక్షణకు పెద్దపీట వేస్తామని, కోర్టు ఆవరణలో అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. జూనియర్ న్యాయవాదులకు అవసరమైన తోడ్పాటును అందించడంతో పాటు, అందరినీ సమన్వయం చేసుకుంటూ అసోసియేషన్ గౌరవాన్ని పెంపొందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టులోని సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆయుర్వేద, యునాని, హోమియోపతి పై ప్రజల్లో అవగాహన కల్పించాలి జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/నల్గొండ ఏప్రిల్ 10**



ప్రజలు సహజ వైద్య విధానాల వైపు మళ్లేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను సూచించారు.ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం అయన ప్రభుత్వ కేంద్ర ఆసుపత్రి లో నిర్వహించిన హోమియోపతి "డే"సందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద,యునాని, హోమియోపతి విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. హోమియోపతి పితామహుడు డాక్టర్ సామ్యూల్ హానీమన్ చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులు ఘటించారు.ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.హోమియోపతి నర్సింగ్ విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, బయట తినుబండారాలను తగ్గించి, శుభ్రమైన, పోషకాహారం, తాజా పండ్లు తీసుకోవాలని సూచించారు. నర్సింగ్ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే ఇతరులకు సేవ చేయగలుగుతారని, వైద్య వృత్తిలో ఉన్నవారు ఆరోగ్యంగా ఉండటం అత్యంత అవసరమని తెలిపారు.అలాగే గతంలో క్యాన్సర్,ప్లేగు వంటి వ్యాధులకు సరైన చికిత్సలు లేక ప్రజలు ప్రాణాలు కోల్పోయేవారని,ప్రస్తుతం వైద్య రంగంలో ఎంతో అభివృద్ధి జరిగిందని తెలిపారు.అయితే సైడ్ ఎఫెక్ట్స్ లేని ఆయుర్వేద, యునాని,హోమియోపతి వైద్య విధానాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు.. విద్యార్థులు నిత్యం వ్యాయామం,యోగా,జిమ్ వంటి ఆరోగ్యకరమైన అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు.కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించి,వైద్య శిబిరం ద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్వో వేణుగోపాల్ రెడ్డి,యునాని వైద్య అధికారి డాక్టర్ ముబీన్ పర్వీన్, ప్రోగ్రాం ఇన్చార్జ్ సుహాసిని, డిప్యూటీ సూపరింటెండెంట్ గణేష్ ,తదితరులు, హాజరయ్యారు.

# చేనేత రుణమాఫీ చెక్కుల పంపిణీ కార్యక్రమం

## పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/గట్టుపల్ ఏప్రిల్ 10**

నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన చేనేత రుణమాఫీ చెక్కులను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. నేతన్నల బీమా పథకం కింద 7 గురు వ్యక్తులకు 35 లక్షల విలువ చేసే చెక్కుల పంపిణీ చేనేత రుణమాఫీ పథకం కింద 141 మంది నేతన్నలకు 1 కోటి 10 లక్షల 75 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే. రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నా చిన్ననాటి నుండి చేనేత కార్మికుల సమస్యలపై అవగాహన ఉంది.మా గ్రామంలో చేనేత వాళ్లతో కలిసిమెలిసి జీవించేవాళ్లం టెక్నాలజీ పెరిగి మరమగ్గాలు వచ్చిన తర్వాత నేతన్న లకు కష్టాలు పెరిగాయి అని మాట్లాడడం జరిగింది. నాగరిక ప్రపంచంలో ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన ఘనత నేతన్నల దే బట్టలు నేస్తున్న నేతన్నల జీవితాలు అంతంతమాత్రంగా ఉంటే.అవి అమ్మి సొమ్ము చేసుకుంటున్నా వాళ్ళ జీవితాలు మాత్రం చాలా బాగున్నాయి. మరోమారు మీ సమస్యలపై అధ్యయనం చేసి ఒక నివేదిక తయారు చేసుకొని నేతన్నలను తీసుకొని ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్తా, పేదరికంలో ఉండి చేనేత వృత్తి పైన ఆధారపడి జీవిస్తున్న నేతన్నల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తా, ప్రజా ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకుంటుంది.నేతన్నల సమస్యలు తీర్చే వరకు నేను మీ వెంట ఉంటా.గట్టుప్పల్ మండల ఏర్పాటు నా రాజీనామాతో ఏర్పడిందని మరోసారి గుర్తు చేశాడు. ఈ యొక్క కార్యక్రమంలో గట్టుపల్ సర్పంచ్ నామని జగన్నాథ, డిసిసిబి మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూర్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, చండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, చేనేత కార్మికులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









# రఘునందన్ స్పెషల్ ఆపరేషన్ నల్గొండ ఆలగడప లో ముమ్మర తనిఖీలు తనిఖీలలో తనదైన ముద్ర వేస్తున్న "మాచన"

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/ మిర్యాలగూడ ఏప్రిల్ 10**



"వడ్లు ఎక్కడినుంచి వస్తున్నాయ్..""డాక్యుమెంట్స్ ఏవీ" అంటూధాన్యం రవాణా చేస్తున్న లారీ డ్రైవర్ ల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్.నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఆలగడప చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం ఉదయం పోలీసుల తో కలసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.అంతర్రాష్ట్ర ధాన్యం లారీలను తనిఖీ చేశారు.ధాన్యం సేకరణ ప్రారంభమై వడ్లు మిల్లులకు రవాణా అవుతున్న సందర్భంగా.ఆంధ్ర నుంచి ధాన్యం లారీలు తెలంగాణ లోకి రాకుండా ప్రత్యేక బృందాలు గా ఏర్పడి ముమ్మర తనిఖీలు నిర్వహించారు.ధాన్యం ఎక్కడినుంచి వస్తోంది. ఏ మిల్లులు వెళ్తోంది.రైతు పేరు వంటి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ తనిఖీల్లో పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్,ఆర్ సైదులు తదితరులు పాల్గొన్నారు.ఈ తనిఖీల తో,నల్గొండ లో ఉన్న రైస్ మిల్లుల కు ఇతర జిల్లాల నుంచి గానీ,పొరుగు రాష్ట్రం నుంచి కూడా ధాన్యం దొంగ చాటుగా తీసుకురావడం కుదరదు.అంతే గాక ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణా కు కూడా చెక్ పడే అవకాశం ఉందని మాచన రఘునందన్ ఆశా భావం వ్యక్తం చేశారు.

# ఉపాధి హామీ పనుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/నల్గొండ ఏప్రిల్ 10**

నల్గొండ జిల్లాలో ఉపాధి హామీ పనుల ద్వారా చేపట్టిన అన్ని అభివృద్ధి పనులు పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.గ్రామ పంచాయతీ భవనాలు,సీసీ రోడ్లు,అంగన్వాడీ సెంటర్ భవనాలు,పాఠశాలల ప్రహరీ గోడలు,ఫుడ్ స్టోరేజ్ గోడౌన్లు,అమ్మ ఆదర్శ పాఠశాల భవనాలు,ఆర్&బి భవనాలు తదితర నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అన్ని భవనాల్లో తాగునీటి సౌకర్యంకల్పించడంపై దృష్టి పెట్టాలని, హాస్టళ్లు,పాఠశాలల్లో టాయిలెట్స్,కిచెన్లు, త్రాగునీటి సదుపాయాలు, ఆర్ఓ ప్లాంట్లు సమర్థంగా పనిచేసేలా చూసుకోవాలని చెప్పారు.చిన్న మరమ్మత్తులు ఉన్నా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని పనులు నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు.స్కూల్ టాయిలెట్స్ ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని,పిల్లలకు రక్షణ ఉండేలా ప్రహరీగోడ నిర్మించాలని,అంగన్వాడి పాఠశాలల పనులు క్వాలిటీ గా ఉండాలని,ప్రభుత్వ భవనాల నిర్మాణం పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా తాగు నీరు సమృద్ధిగా అందించాలని, బోర్లకు ఏమైనా మరమ్మతులు ఉంటే బాగు చేయించుకోవాలని,నీటి సరఫరా లో లీకేజీ లేకుండా రిపేర్ చేయించాలిని,నీటి సరఫరా లో ఎలాంటి సమస్య తలెత్తకుండా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సమయానికి పూర్తైతేనే





ప్రజలకు పూర్తిస్థాయి ప్రయోజనం అందుతుందని, అందుకు అన్ని శాఖల ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశానికి జిల్లా పరిషత్ సి ఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి,పంచాయతీ రాజ్ యస్ ఈ రామచంద్రారెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి ,ఇతర శాఖల ఇంజనీరింగ్ అధికారులు హాజరయ్యారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656